

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

- మిగతా 3లో

-మొదటి పేజీ తరువాయి

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా : సంపుటి : 251 బుధవారం 28 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



రాష్ట్రంపై అర్నాబ్ తుపాను ప్రభావం

- పలుచోట్ల భారీ వర్షాలు.. బలమైన ఈదురుగాలులు
- విశాఖలో భారీ వృక్షం నేలకూలి రాకపోకలకు అంతరాయం
- గాజువాకలో కూలిన పాఠశాల ప్రహరీ గోడ
- ఉభయ గోదావరి జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షాలు
- కోనసీమలో ఉధృతంగా సముద్ర అలలు
- తునిలో చెట్టు కూలి ఒకరికి గాయాలు
- పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం
- మత్స్యకార కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలింపు

ఏ ఒక్కప్రాణం పోకూడదన్నదే ప్రభుత్వ ధ్యేయం



- తుపాను ఒక్కోసారి దిశ మార్చుకుంటుంది.. అందుకే ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం
- తుపానులు అనూహ్యంగా దిశ మార్చుకుంటాయన్న సీఎం చంద్రబాబు
- గతంలో హుదూద్, 1996 పెను తుపాను అనుభవాలను గుర్తు చేసుకున్న ముఖ్యమంత్రి
- ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టీకరణ
- తుపాను పూర్తిగా తీరం దాటి, వర్షాలు తగ్గే వరకు ఎవరూ బయటకు రావొద్దని విజ్ఞప్తి
- ప్రజల కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని, సహకరించాలి
- ఆర్నాబ్ తుపాను వేళ ప్రజల ప్రాణాల రక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం

అమరావతి

"తుపాను ఒక్కోసారి వేగం పుంజుకుంటుంది, ఒక్కోసారి నెమ్మదిస్తుంది, కొన్నిసార్లు అనూహ్యంగా దిశ కూడా మార్చుకుంటుంది. అందుకే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తీవ్ర తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో ఆయన మంగళవారం రాత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఆస్తి నష్టాన్ని నివారించడం రెండో ప్రాధాన్యత అని ఆయన తేల్చి చెప్పారు. ప్రస్తుత తుపానును అత్యంత తీవ్రమైనదిగా వాతావరణ శాఖ వర్గీకరించిందని, దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి - మిగతా 3లో



దేశ ప్రయోజనాలే కొనుగోళ్లలో కీలకం

- రష్యా చమురు దిగుమతులపై అమెరికా ఒత్తిడి లేదన్న హర్దీప్ పురి
- యుద్ధానికి ముందు రష్యా చమురుపై భారత్ ఆధారపడింది 0.2 శాతమే
- రాయితీల కారణంగా యుద్ధం తర్వాత పెరిగిన రష్యా చమురు కొనుగోళ్లు
- సెప్టెంబర్‌లో పెరిగిన మధ్యప్రాచ్య చమురు దిగుమతులు



మణిపూర్‌లో భద్రతా దళాల ఆపరేషన్

- రైఫిళ్లు, గ్రెనేడ్లు సహా భారీగా డ్రగ్స్ స్వాధీనం!
- భద్రతా దళాల సంయుక్త ఆపరేషన్
- రైఫిళ్లు, 240 రౌండ్ల బుల్లెట్లు స్వాధీనం
- 1.027 కిలోల బ్రౌన్ షుగర్ పట్టివేత
- 23 ఏళ్ల యువకుడి అరెస్ట్
- ఇంఫాల్ ఈస్ట్‌లో భారీగా ఆయుధాలు స్వాధీనం
- హెరాయిన్‌తో ఇద్దరు నిందితుల అరెస్ట్
- జాతి ఘర్షణలతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు

సాంకేతిక రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

- కీలక టెక్నాలజీల్లో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యం
- మేడ్ ఇన్ ఇండియా చిప్స్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు
- అణు, అంతరిక్షం నుంచి ఏఐ, సెమీకండక్టర్ల వరకు సరికొత్త ఆవిష్కరణలు
- భారత సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచ సమస్యలకు పరిష్కారం చూపాలి: ప్రధాని మోదీ



ఈసీ అఫిడవిట్ మోసపూరితం ఆ సంస్థకే నష్టం చేకూర్చేలా ఉంది

- ఈసీ అఫిడవిట్‌పై కాంగ్రెస్ అభ్యంతరం
- ఫారం-6 డిక్లరేషన్‌పై వివాదం
- నిబంధనల ఉల్లంఘన జరిగిందని ఆరోపణ
- ఈసీనెట్ వ్యవస్థపై విమర్శలు
- పిటిషన్లను కొట్టివేయాలని ఈసీ విజ్ఞప్తి
- ర్యాలీకి అనుమతి యథాతథం
- భద్రతకు 3,500 మంది పోలీసులు
- సీసీటీవీలతో పటిష్ఠ నిఘా



ప్రజల ప్రాణ రక్షణే ప్రథమ లక్ష్యం

- ప్రజల ప్రాణ రక్షణకే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- తుపాను ముప్పు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- 92 ఆవాసాల నుంచి ప్రజల తరలింపు
- 15 వేల మందికి పునరావాస ఏర్పాట్లు
- పునరావాస కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు
- విద్యుత్, తాగునీటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
- 24 గంటల అత్యవసర కంట్రోల్ రూములు



అమరావతి

అర్నబ్ తుపాను విపత్తు సమయంలో ప్రజల ప్రాణ రక్షణకే అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. కాకినాడ జిల్లాతో పాటు పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో చేపట్టిన ముందస్తు చర్యలు, పునరావాస కేంద్రాల ఏర్పాట్లు, సహాయక బృందాల సంసిద్ధత, విద్యుత్, తాగునీరు, రహదారులు, వైద్య సేవలపై ఉప ముఖ్యమంత్రి సమీక్షించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్ఠంగా అమలు చేయాలని, ముఖ్యంగా తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సకాలంలో సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. తుపాను తీరం దాటే సమయంలో ఒక్క ప్రాణం కూడా నష్టపోకుండా చూడటమే లక్ష్యంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నిర్దేశించారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్న తాళ్లరేవు, యు.కొత్తపల్లి, కాకినాడ అర్బన్, కాకినాడ - మిగతా 3లో



మందుల కంపెనీల కోసమే మొత్తం వ్యవస్థ పనిచేస్తోందా?

- మందుల ధరలపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- రూ.11 వేల మందు రూ.1.30 లక్షలా?
- ఎన్‌పీపీఏ పనితీరుపై అసంతృప్తి
- ఇతర దేశాలతో పోలికపై కేంద్రానికి చురకలు
- నిర్వహణ ఖర్చుల పేరుతో ధరల పెంపా?
- 82 శాతం మందుల ధరలపై నియంత్రణ ఏదీ?
- క్యాన్సర్ మందుల ధరలపైనా గతంలో ప్రశ్నలు

స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యతే లక్ష్యం!





- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాం.. అభివృద్ధికి అండగా నిలవండి
- గ్రామ స్వరాజ్యానికి స్థానిక సంస్థల బలోపేతం కీలకం
- 'చెప్పాం--చేస్తున్నాం' నినాదంతో ప్రజల్లోకి..
- చంద్రబాబు, పవన్ కల్యాణ్, పీవీఎన్ మాధవ్ స్పష్టం

అమరావతి

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమస్వ యంతో ఎదుర్కొనేందుకు కూటమి పార్టీలు సిద్ధమయ్యాయి. తెలుగుదేశం, జనసేన, బీజే పీ నాయకులు ఐక్యతను చాటుతూ ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చామని, అభివృద్ధి కొనసాగాలంటే కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను కోరారు. స్థానిక సంస్థలు బలోపేతమైనప్పుడే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'చెప్పాం--చేస్తున్నాం' నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. అమరావతిలో నిర్వహించిన - మిగతా 3లో

ఏ ఒక్క ప్రాణం పోకూడదన్నదే ప్రభుత్వ ధ్యేయం

-మొదటిపేజీ తరువాయి

భారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని చంద్రబాబు తెలిపారు. “తుపాను బుధవారం ఉదయం 5 నుంచి 9 గంటల మధ్య కాకినాడ-యానాం మధ్య తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 140 నుంచి 160 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయొచ్చు. కొన్నిసార్లు గాలి వేగం 180 కిలోమీటర్లకు కూడా చేరవచ్చు. తుపాను తీరం దాటిన తర్వాత కూడా భారీ వర్షాలు కొనసాగుతాయి. కాబట్టి, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దు,” అని ఆయన విజ్ఞప్తి చేశారు.

గత అనుభవాలను గుర్తుచేసుకున్న చంద్రబాబు

ఇలాంటి విపత్తులను ఎదుర్కోవడం తనకు కొత్తేమీ కాదని చెబుతూ, ముఖ్యమంత్రిగా తన సుదీర్ఘ అనుభవాలను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా 1996-97లో తూర్పు గోదావరి జిల్లాను అతలాకుతలం చేసిన పెను తుపాను, హుదూద్ విలయాన్ని ఆయన ప్రస్తావించారు. “1996లో వచ్చిన పెను తుపానుకు సుమారు 2,000 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ వార్త తెలియగానే హైదరాబాద్ నుంచి బయలుదేరాను. వాతావరణం అనుకూలించకపోయినా, పైలట్లకు ధైర్యం చెప్పి, అండర్‌టేకింగ్ రాసిచ్చి హెలికాప్టర్‌లో విపత్తు ప్రాంతానికి వెళ్లాను. ముమ్మిడివరం, అమలాపురంలో దిగి, ‘నేనున్నానంటూ’ ప్రజలకు భరోసా ఇచ్చాను. తిరిగి హైదరాబాద్ వెళ్లేందుకు వాతావరణం సహకరించకపోవడంతో విమానాన్ని బెంగళూరుకు మళ్లించారు. అక్కడి నుంచే అప్పటి ప్రధానమంత్రి దేవెగౌడ గారికి ఫోన్ చేసి పరిస్థితిని వివరించి, తక్షణ సాయం కోరాను. ఆ తర్వాత రాజమండ్రినే కేంద్రంగా చేసుకుని,



అధికారులను మండలాల వారీగా నియమించి, సహాయక చర్యలు చేపట్టాను. ప్రైవేటు లారీలను సైతం స్వాధీనం చేసుకుని ఎమర్జెన్సీ పనులకు ఉపయోగించాను” అని చంద్రబాబు వివరించారు. అలాగే హుదూద్ తుపాను సమయంలో విశాఖపట్నం నగరం చిగురుటాకులా వణికిపోయిందని, తాను నేరుగా విశాఖ వెళ్లలేక విజయవాడలో దిగి, రోడ్డు మార్గంలో అక్కడికి చేరుకున్నానని తెలిపారు. “వారం రోజుల పాటు అక్కడే ఉండి, నగరాన్ని తిరిగి గాడిన పెట్టే వరకు విశ్రమించలేదు. పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి కూరగాయలు తెప్పించాను. ఆ అనుభవంతోనే భవిష్యత్తులో ఇలాంటి నష్టం జరగకూడదని విశాఖలో అండర్‌గ్రౌండ్ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేశాం” అని ఆయన పేర్కొన్నారు. ఈ అనుభవాలన్నింటినీ ఉపయోగించి, టెక్నాలజీని జోడించి ప్రస్తుత విపత్తును ఎదుర్కొంటున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ప్రజలకు చంద్రబాబు చేసిన ముఖ్య సూచనలు

తుపాను పూర్తిగా తీరం దాటి, అధికారులు సురక్షితమని చెప్పేవరకు ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దు. ముఖ్యంగా తెల్లవారుజామున కాలకృత్యాల కోసం బయటకు వెళ్లే అలవాటును మానుకోవాలి.

అన్ని రకాల ప్రయాణాలను పూర్తిగా రద్దు చేసుకోవాలి.

సెల్‌ఫోన్లు, పవర్‌బ్యాంకులను ముందుగానే ఛార్జ్ చేసి పెట్టుకోవాలి. కొవ్వొత్తులు, నిత్యావసరాలను సిద్ధంగా ఉంచుకోవాలి.

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దు. తమ బోట్లను చూసేందుకు కూడా తీరానికి వెళ్లడం ప్రమాదకరం. లోతట్టు ప్రాంతాల ప్రజలు, లంక గ్రామాల వారు తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలి.

గ్రామాల్లోని యువత, ప్రజలు తమ ఊరి చెరువులకు గండ్లు పడకుండా కాపాడుకోవాలి.

ఎక్కడైనా చెట్లు, విద్యుత్ స్తంభాలు పడితే వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలి.

ప్రభుత్వ యంత్రాంగానికి సంపూర్ణంగా సహకరించాలి.

ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, ఇప్పటికే 84 వేల మందికి పైగా ప్రజలను 2,199 పునరావాస కేంద్రాలకు తరలించామని చంద్రబాబు తెలిపారు. 12 ఎన్డీఆర్ఎఫ్, 10 ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు నేవీ, కోస్ట్‌గార్డ్, పోలీస్, అగ్నిమాపక దళాలు క్షేత్రస్థాయిలో ఉన్నాయని చెప్పారు. వైద్య బృందాలు, అత్యవసర మందులు, విద్యుత్ పునరుద్ధరణ సిబ్బంది, తాగునీటి ట్యాంకర్లు, జనరేటర్లను సిద్ధం చేశామన్నారు. “నేను రాత్రంతా పరిస్థితిని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. ప్రజలు అధైర్యపడొద్దు. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది” అని ఆయన భరోసా ఇచ్చారు.

ప్రజల ప్రాణ రక్షణే ప్రథమ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

రూరల్, కరప, తొండంగి మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆరు తీర ప్రాంత మండలాల పరిధిలో గుర్తించిన 50 గ్రామాలు, లోతట్టు ప్రాంతాల కలిపి మొత్తం 92 ఆవాసాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. మొత్తం 15 వేల మందికి పైగా పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయగా, సాయంత్రంలోపు ప్రజలందరినీ సురక్షిత ప్రాంతాలకు చేర్చాలని, అందుకోసం అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

ముఖ్యంగా సముద్ర తీరానికి మూడు నుంచి ఐదు కిలోమీటర్ల పరిధిలోని పూరిళ్లు, రేకుల ఇళ్లు, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసిస్తున్న వారిని ముందుగా తరలించాలన్నారు. పునరావాస కేంద్రంలో తాగునీరు, పరిశుభ్రమైన ఆహారం, విద్యుత్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, దుప్పట్లు, చిన్నారులకు పాలు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్?లో నాలుగు రోజుల పాటు సిబ్బంది మూడు షిఫ్టుల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా ప్రత్యేక బాధ్యులను నియమించి సహాయక చర్యలను పర్యవేక్షించాలని చెప్పారు. వర్షాలకు రహదారులు దెబ్బ తిన్నా, కల్వర్టులు కొట్టుకుపోయినా వెంటనే స్పందించాలని, ప్రమాదకరమైన రహదా రులు, లోలెవల్ కాజ్‌వేల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. తుఫాను సమయంలోనూ ప్రజలకు సురక్షిత తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. గ్రామీణ తాగునీటి పథకాలకు ప్రత్యామ్నాయ విద్యుత్ ఏర్పాట్లు చేయాలని, పునరావాస కేంద్రాలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని కలెక్టర్?కు ఆదేశాలిచ్చారు. జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటలూ పనిచేసే అత్యవసర కంట్రోల్ రూమ్‌తో పాటు ఆర్డీవో, తహసీల్దార్ కార్యాల యాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూముల ద్వారా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

రాష్ట్రంపై అర్నాబ్ తుపాను ప్రభావం

రాష్ట్రంపై అర్నాబ్ అతి తీవ్ర తుపాను ప్రభావం మొదలైంది. తీవ్ర తుపాను ప్రభావంతో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈదురుగాలుల ధాటికి పలుచోట్ల చెట్లు, గోడలు నేలకూలా యి. సముద్రంలో అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న అధికారులు, ప్రజల్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుచోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభావిత ప్రాంతాల ప్రజలను తరలిస్తున్నారు. అర్నబ్ అతి తీవ్ర తుపాను ప్రభావంతో వీస్తున్న ఈదురుగాలుల ధాటికి విశాఖ సిరిపురం పెట్రోల్ బంక్ జంక్షన్‌లో తుఫాన్ ప్రభావంతో భారీ వృక్షం నేలకొరిగింది. చెట్టు కూలిపోవడంతో రహదారిపై రాకపోకల కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న సిబ్బంది కూలిన చెట్టును తొలగించి, పునరుద్ధరణ పనులు చర్యలు చేపట్టారు. విశాఖ గాజువాక పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ కూలిపోయింది. పాఠశాల ఆవరణలోని చెట్టు కూలడంతో ప్రహరీ గోడ ధ్వంసమైనట్లు తెలుస్తోంది. తుపాను నేపథ్యంలో పాఠశాలకు సెలవు ప్రకటించడంతో పిల్లలెవరూ రాలేదు. విద్యార్థులెవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

పలు చోట్ల జోరుగా వర్షం

అర్నబ్ ప్రభావంతో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఉదయం నుంచీ వాతావరణ మేఘామృతమై ఉండగా మధ్యాహ్నం నుంచి జల్లులు ప్రారంభమయ్యాయి. క్రమంగా పెరుగుతూ పలు చోట్ల జోరుగా వర్షం కురుస్తోంది. రాజమహేంద్రవరంలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తోంది. రాజానగరం, కడియం సహా పలు మండలాలు, గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తోంది. గోదావరి నది పాయల్లో ఉండే మత్స్యకార కుటుంబాలను రాజమహేంద్రవరంలోని పునరావాస కేంద్రానికి అధికారులు తరలించారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి వెంటనే సమీపంలోని పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచిస్తున్నారు. అర్నబ్ తుపాను ప్రభావంతో కోనసీమ జిల్లావ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది. సముద్ర తీరం వెంట అలలు ఎగసిపడుతున్నాయి. ఉప్పలగుప్తం మండలం వాసాల తిప్ప వద్ద సముద్ర ఉధృతి



క్రమంగా పెరుగుతోంది. పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో భారీ వర్షం కురుస్తోంది. అంబాజీపేట,రావులపాలెం మండలాల్లో వర్షం కురిసింది. తీరంలోని మత్స్యకారుల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పోలవరం జిల్లాలోనూ వర్షం ప్రారంభమైంది. రంపచోడవరంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తోంది.

లాడ్జి అద్దాలు ధ్వంసం

కాకినాడ జిల్లా తునిలో ఈదురుగాలుల ప్రభావంతో రైల్వేస్టేషన్ వద్ద ఓ భారీ వృక్షం నేలకూలింది. చెట్టు కూలిన ఘటనలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఆయన్ని ఆసుపత్రికి తరలించారు. గాలుల ప్రభాతంవో ఓ లాడ్జి అద్దాలు ధ్వంసమయ్యాయి. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పరిసర ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏకధాటిగా వర్షం కురుస్తోంది. ఈదురుగాలులు వీస్తున్నాయి. ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులు ప్రమాదకరంగా ఉన్న చెట్లు, స్తంభాలను తొలగించారు. జిల్లా వ్యాప్తంగా బలమైన గాలులు వీస్తున్నాయి. చాలాచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అంధకారం నెలకొంది. సముద్రతీర ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టారు. కేంద్రపాలిత యానాం యానాం తీర ప్రాంతంలో తుపాను తీరం దాటుతుందన్న వాతావరణశాఖ హెచ్చరికలతో స్థానిక ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు కోనసీమ జిల్లా పరిధిలోని ఐ.పోలవరం మండలం ఖైరవపాలెం, తీర్థాలమొండి గ్రామాల ప్రజలను కలిశారు. పునరావాస కేంద్రాలకు వెళ్లాలని ప్రజలకు సూచించారు. యానాంలోని 18 పాఠశాలల్ని పునరావాస కేంద్రాలుగా మార్చి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. శ్రీకాకుళం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలంలో నాగావళి నది ఉద్ధృతంగా ప్రవహించే అవకాశం ఉండటంతో పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను బూర్జ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు.

వైసీపీ అభ్యర్థులకు ఆర్థికకష్టాలు

కర్నూలు : ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుంచీ కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వైఖరి, ఇప్పుడు క్షేత్రస్థాయి క్యాడర్‌ను తీవ్ర గందరగో ళంలోకి నెట్టేసింది. “రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోతోంది, తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనివ్వడం లేదు అంటూ గవర్నర్‌కు ఫిర్యాదులు, మీడియా ముందు ప్రెస్‌మీట్లతో నానా హంగామా సృష్టించిన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. తీరా ఎన్నికల రణక్షేత్రం వేడెక్కుతున్న తరుణంలో యథావిధిగా బెంగళూరు ప్యాలెస్‌కు వెళ్లిపోయారు. అధినేత చేసిన ఆరోపణలకు పూర్తి భిన్నంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 శాతానికి పైగా స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు యథేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేయడం, ఒకవైపు అసత్య ప్రచారాన్ని బట్టబయలు చేస్తూనే, మరోవైపు నాయకత్వ చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోంది.స్థానిక ఎన్నికల్లో ఎవరైనా ప్రత్యర్థులకు స్థానాలు ఏకగ్రీవం చేస్తే, భవిష్యత్ అసెంబ్లీ , సార్వత్రిక ఎన్నికల్లో వారికి ఎట్టిపరిస్థితుల్లోనూ పార్టీ టికెట్లు ఇచ్చేది లేదని జగన్ స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. దీంతో తమ రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు కొందరు, మరికొందరు స్థానిక టీడీపీ నేతలతో తెరవెనుక చర్చలు జరిపి వ్యక్తిగత ప్రయోజనాలు , హామీలు పొందే వ్యూహంతో నామినేషన్లు వేయించినట్లు స్పష్టమవుతోంది. నామినేషన్ల సంఖ్య భారీగానే కనిపించినప్పటికీ, అందులో ప్రజాబలంతో పాటు అంతర్గత బేరసారాల వ్యూహాలే ఎక్కువ పాత్ర పోషించాయన్న వాదన బలంగా వినిపిస్తోంది.నామినేషన్లు వేయడం ఒక ఎత్తైతే, ఆ తర్వాత సీరియస్‌గా బరిలో నిలబడి ప్రజల్లోకి వెళ్లాలనుకున్న అసలైన క్యాడర్ పరిస్థితి మాత్రం దయనీయంగా మారిపోయింది. పోరుబాట పట్టిన అభ్యర్థులను వెనకుండి నడిపించే నాథుడే కరువయ్యారు. అధికారంలో ఉన్నప్పుడు అన్నీ అనుభవించి, కోట్లాది రూపాయల పదవులు అనుభవించిన జిల్లా స్థాయి ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఇప్పుడు ముఖం చాటేశారు. తమ సొంత ఇలాకాల్లో సైతం ఎన్నికల ఖర్చులకు రూపాయి విదల్చకుండా చేతులెత్తేశారు. కనీసం బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవడానికి, రోజువారీ ప్రచార రథాలు, కరపత్రాల ముద్రణకు కూడా జిల్లా నాయకత్వం నుంచి నయాపైసా ఆర్థిక సాయం అందకపోవడంతో క్షేత్రస్థాయి నాయకులు దిక్కుతోచని స్థితిలో ఒంటరి పోరాటం చేయాల్సి వస్తోంది.ముఖ్యంగా ప్రతిష్ఠాత్మక నగరాలైన విజయవాడ, విశాఖపట్నం, కడప వంటి మున్సిపల్ కార్పొరేషన్లలో పార్టీ తరపున మేయర్ రేసులో నిలిచిన అభ్యర్థుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. కార్పొరేషన్ స్థాయి ప్రచారం అంటే లక్షల్లో, కోట్లలో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ఆర్థికంగా దెబ్బతిన్న అభ్యర్థులు సొంత జేబుల్లోంచి నిధులు పెట్టే సాహసం



చేయలేకపోతున్నారు. అటు పార్టీ పెద్దల నుంచి ఎటువంటి చేయూత లభించడం లేదు. దీనితో వీధుల్లో నామమాత్రపు మైకులతో తిరుగుతూ ప్రచారం చేస్తున్నామా లేదా అన్నట్లుగా కాలం వెళ్లదీస్తున్నారు. అధిష్ఠానం బెంగళూరులో కూర్చుని సోషల్ మీడియా ట్వీట్లతో సరిపెడుతుంటే, క్షేత్రస్థాయిలో తాము ఎందుకు బలపడాలన్న అసహనం అభ్యర్థుల్లో పెల్లుబుకుతోంది.ఈ ఆర్థిక స్తోమత లేమి, నాయకత్వపు అలసత్వం వెరసి చివరికి చాలా చోట్ల వైసీపీ అభ్యర్థులు అధికార కూటమి నేతలతో లాలూచీ పడే దిశగా అడుగులు వేయిస్తోంది. గెలిచే అవకాశాలు లేనప్పుడు సొంత ఆస్తులు అమ్ముకుని ఎన్నికల్లో తగలబెట్టడం కంటే.. అధికార పక్షంతో ఏదో ఒక రూపంలో సర్దుబాటు చేసుకుని నిశ్చబ్దంగా ఉండటమే శ్రేయస్కరమని పలువురు కౌన్సిలర్, కార్పొరేటర్ అభ్యర్థులు నిర్ణయించుకుంటున్నారు. ఎన్నికలను కేవలం రాజకీయ ప్రతీకార ప్రకటనలకే పరిమితం చేసి, పోరాడే సైనికులకు కవచాన్ని, ఆయుధాలను అందించని అధిష్ఠాన వైఖరి వల్లే ఈ పరిస్థితి దాపురించింది.

స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యతే లక్ష్యం!

-మొదటిపేజీ తరువాయి



కూటమి అగ్రనేతల మీడియా సమావేశంలో ముగ్గురు నాయకులు స్థానిక ఎన్నికలు, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు, తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనే చర్యలపై మాట్లాడారు.

ప్రజల హామీలను నెరవేర్చాం: చంద్రబాబు

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చామని, అందుకే స్థానిక ఎన్నికల్లో ధైర్యంగా ఓట్లు అడుగుతున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. బాధ్యతాయుతమైన నాయకత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని విమర్శించిన ఆయన, రాష్ట్ర పునర్నిర్మాణమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలను అడ్డుకునేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోర్టులను ఆశ్రయించిందని, ఎన్నికల ప్రక్రియకు ఆటంకాలు కలిగించేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. ఈ ఆరోపణలపై వైఎస్సార్‌సీపీ స్పందనను విడిగా పరిగణించాల్సి ఉంటుంది.

గత ఎన్నికల్లో కూటమి సాధించిన 94 శాతం స్ట్రైక్ రేట్ ప్రజల్లో ఉన్న మార్పు ఆకాంక్షను ప్రతిబింబించిందని చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమన్వయంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు నమోదైనా నీటి వనరులను సమర్థంగా నిర్వహించి డెల్టా ప్రాంతానికి సాగునీరు అందించగలిగామని వివరించారు. అన్ని రిజర్వాయర్లలో నీటిని నిల్వ ఉంచి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే కృష్ణా జలాలను రాయలసీమకు తరలించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

గ్రామ స్వరాజ్యానికి స్థానిక సంస్థలే పునాది: పవన్ కల్యాణ్

స్థానిక సంస్థలు బలోపేతమైతేనే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. తన శాఖ పరిధిలో గత రెండున్నరేళ్లలో లక్షన్నర కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన పథకాలను పునరుద్ధరించామని చెప్పారు.

స్థానిక ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య సమన్వయం క్షేత్రస్థాయి వరకు కనిపించాలని పవన్ కల్యాణ్ సూచించారు. సీట్ల సర్దుబాటు ప్రక్రియలో సీఎం చంద్రబాబు చొరవ తీసుకున్నారని, అన్ని సవాళ్లను అధిగమించి మూడు పార్టీలు కలిసి ముందుకు సాగుతున్నాయని తెలిపారు. తుది జాబితా ప్రకారం బీఫామ్‌లు అందజేస్తామని, వాటిని పొందిన అభ్యర్థులే పోటీలో ఉండాలని స్పష్టం చేశారు. టికెట్లు దక్కని నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్తులో తగిన అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ఐక్యతకు ఎవరూ విఘాతం కలిగించవద్దని కోరారు. స్థానిక ఎన్నికల ఏర్పాట్లతో పాటు అర్నాబ్ తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పవన్ తెలిపారు. తుపాను కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

‘చెప్పాం--చేస్తున్నాం’ నినాదంతో ఎన్నికలకు: పీవీఎన్ మాధవ్

స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. మూడు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు సుదీర్ఘ చర్చల అనంతరం పూర్తయిందని, ప్రత్యర్థులు ఆశించినట్లుగా కూటమిలో విభేదాలకు అవకాశం ఇవ్వలేదని తెలిపారు. సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తో కలిసి సమన్వయంతో నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ‘చెప్పాం--చేస్తున్నాం’ నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్నామని మాధవ్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని, అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి పనిచేస్తోందని తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరింత సేవ అందిస్తామని చెప్పారు. స్థానిక స్థాయిలోనూ మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

తుపాను ప్రభావంపై అప్రమత్తం

అర్నాబ్ తుపాను నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని చంద్రబాబు తెలిపారు. తుపాను ప్రభావంతో నష్టం తగ్గించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం లోటు వంటి సవాళ్లను సమష్టి కృషితో అధిగమించాలని అన్నారు. స్థానిక ఎన్నికల ద్వారా గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని కూటమి నేతలు తెలిపారు. పార్టీల మధ్య ఐక్యతను క్షేత్రస్థాయిలోనూ కొనసాగిస్తూ ప్రజల మద్దతుతో ఎన్నికలను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామి గా ఉంటా– అవకాశాన్ని ఇవ్వండి





-పట్టణాభివృద్ధికి కృషి చేయాలన్నదే నా లక్ష్యం

-ఇంటింట ప్రచారంలో బీటెక్ రవి, తుగుట్ల మధుసూదన్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 27

పులివెందుల పట్టణ నియోజకవర్గం ప్రజల కష్టసుఖాలలో భాగస్వామిగా ఉంటూ పులివెందుల వట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నదే నా లక్ష్యం అని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి, తగుట్ల మధుసూదన్ రెడ్డి లు పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని,8వ వార్డు జెండామాను వీధి లో తదితర ప్రాంతాలలో మున్సిపాల్ ఎన్నికల ప్రచారంలో పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారధి రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగూట్ల మధుసూదన్ రెడ్డి టిడిపి కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తూ ,ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ, సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా మార్గం చూపిస్తానని వార్డు ప్రజలకు హామీ కల్పిస్తూ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల వట్టణాభివృద్ధి తో పాటు ప్రజలకు అండగా ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకెళతానని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం పారిశుద్ధ్యని మెరుగుపరచడం, తాగునీరు రహదారులు వీధి దీపాలు వంటి సమస్యలు వరిష్కరించడమే నా ప్రధాన లక్ష్యాలు అని, మహిళలు యువత పేదలు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ పులివెందుల ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా సేవలం దించాలన్నది నా ముఖ్య ఉద్దేశమని తెలియజేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి మున్సివల్ చైర్ పర్సన్ గీత కుమారి కౌన్సిలర్ అభ్యర్థులను సైకిల్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో, గుడుసబ్ బాబఫేకరోద్దీన్ కరీముల్లా షైక్ అక్రమ్ అలీ అహమద్ ఫయాజ్ చిన్న బాబా బాబు అబ్దుల్ సత్తార్,శానవాజ్ బాషా, మెకానిక్ గంగాధర్ ,మునయ్య ఉల్మెల్లా బాబు ఉల్మెల్లా సీను మహిళా కార్యకర్తలు టిడిపి నాయకులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం- ప్రజల మద్దతే బలం!





-పులివెందులలో మారెడ్డి లతా రెడ్డి ఎన్నికల ప్రచార జోరు!

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 27

పులివెందుల మున్సిపల్ ఎన్నికల నేవథ్యంలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పులివెందుల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారి ని, 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బాచే కమలమ్మ ని గెలిపించాలని కోరుతూ మారెడ్డి లతా రెడ్డి ప్రచారం చేవట్టారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి 23వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి, భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.కూటమి అభ్యర్థుల . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం పులివెందుల నుండే













-పోలీసులు చంద్రబాబు కోసం కాకుండా రాజ్యాంగం కోసం పనిచేయాలి

-ప్రతిఘటించండి, పర్యావసానాలను నేను చూసుకుంటా

-పులివెందుల కార్యకర్తల భేటీలో వైఎస్సార్సీపీ అధినేత జగన్ పిలుపు

-పులివెందుల గడ్డపై వైయస్ జగన్ సంచలన సవాల్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 27

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల కోసం రాజ్యాంగ పరిరక్షణ పోరాటం పులివెందుల నుండే ప్రారంభమవుతుందని, పోలీసులు చంద్రబాబు కోసం కాకుండా రాజ్యాంగం కోసం పనిచేయాలని, ప్రత్యర్థుల బలవంతపు చర్యలను ప్రతిఘటించాలని వైఎస్ఆర్సిపి అధినేత కార్యకర్తల సమావేశంలో పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల రెండు రోజుల పర్యటనలో భాగంగా పులివెందుల చేరుకున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందులలోని ఆడిటోరియం నందు స్థానిక సంస్థల ఎన్నికల కోసం కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న అరాచక విధానాలపై పోరాడతామని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో శకుని మాయాపాచికలతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేస్తున్నారని, కూటమి ప్రభుత్వ దౌర్జన్యాలు, అధికారుల ఏకపక్ష వైఖరిపై నిప్పులు చెరిగారు.?గతంలో పోలింగ్ బూత్‌ల రిగ్గింగ్ గురించి విన్నామని,ఇప్పుడు చంద్రబాబు ఏకంగా నామినేషన్ కేంద్రాలనే ఆక్రమించి నామినేషన్ల రిగ్గింగ్‌కు తెరలేపారని జగన్ విమర్శించారు.ప్రత్యర్థులను పోటీకి రానివ్వకుండా అడ్డుకుని ఏకగ్రీవాలంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు.నువ్వు పోటీ పడు.. నేను పోటీ పడతా ప్రజలు ఎవరికి ఓటు వేస్తే వారిదే విజయం.అదే నిజమైన ప్రజాస్వామ్యం. పోటీని ఎదుర్కోవడానికి ఎందుకు భయపడుతున్నారు? అని నిలదీశారు.?50 శాతం రిజర్వేషన్లతో పోటీకి వచ్చిన మహిళా అభ్యర్థులను చెక్‌పోస్టులు పెట్టి అడ్డుకోవడం,చీరలు లాగడం, నామినేషన్ పత్రాలు చించేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఆసరా,చేయూత,అమ్మఒడి, విద్యాదీవెన వంటి పథకాలతో అక్కచెల్లెమ్మలకు గౌరవం కల్పిస్తే,కూటమి ప్రభుత్వం వారి ఆత్మగౌరవాన్ని రోడ్డుపై మంటగలుపుతోందని,మండిపడ్డారు.పులివెందులలో మొత్తం 40 వార్డులు ఉంటే కేవలం 20 వార్డుల్లోనే నామినేషన్లు వేయనిచ్చారని, ఏడు జడ్పీటీసీ స్థానాల్లో నాలుగింటికే పోటీ చేసే అవకాశం ఇచ్చారని తెలిపారు.నామినేషన్లు వేయడానికి వెళ్లిన వారిపై లాఠీచార్జి చేయడమే కాకుండా తుపాకులతో 37 రౌండ్లు కాల్పులు జరిపారని, 20 స్టన్ షెల్స్,40 స్మోక్ షెల్స్,7 హ్యాండ్ గ్రెనేడ్లు ప్రయోగించారని ఆరోపించారు.బాధితులపైనే తిరిగి 924 మందిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడం దారుణమన్నారు.మూడు సింహాలను గుర్తుంచుకోండి. ?రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘం,పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. పులివెందులలో నా కార్యకర్తలపై చేయి వేస్తే నాపై వేసినట్టే.చట్టాన్ని ఉల్లంఘించి అన్యాయం చేసిన అధికారులు రిటైర్ అయినా విడిచిపెట్టే ప్రసక్తే లేదు అని స్పష్టం చేశారు.సూపర్ సిక్స్,సూపర్ సెవెన్ పేరుతో 143 హామీలు ఇచ్చి మూడేళ్లు కావస్తున్నా అమలు చేయలేక ప్రజలను ఎదుర్కొనే ధైర్యం లేకనే చంద్రబాబు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని జగన్ ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వానికి మిగిలింది కేవలం రెండేళ్లేనని,ఆ తర్వాత వచ్చేది జగన్ 2.0 ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ”ఓటింగ్‌కు ముందు రోజే నేను పులివెందులకు వస్తాను.పోలింగ్ రోజు స్వయంగా బూత్‌లోకి వెళ్లి ఓటు వేస్తాను. అన్యాయం చేయడానికి ఎంతమంది వస్తారో రండి.. చూస్తాం. మీం చెయ్యి మడిచాం.. గట్టిగా తలవడదాం. పులివెందుల నుంచే ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం మొదలవుతుంది” అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, పులివెందుల వైకాపా ఇన్చార్జిలో వైయస్ మనోహర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, గంగాధర్ రెడ్డి మరియు ఇతర వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

కోతి సమాధి అభయాంజనేయునికి విశేష పూజలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 27



పులివెందుల పట్టణ పరిధిలోని కోతి సమాధి వద్ద గల అభయాంజనేయ స్వామి దేవస్థానము నందు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులివెందుల గ్రామ సరిహద్దులో గల అభయాంజనేయ స్వామి ఆలయం నందు స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుల సిద్దు స్వామి అభిషేకాలు ఆకు పూజలు అనంతరం ప్రత్యేక అలంకరణలో అభయా ంజనేయ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వగా మహా మంగళహారతి తో ప్రజలు స్వామివారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగానే ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి శుభకరమైన మంగళవారంద నిర్వహించే పూజాధికాలతో పాటు తీర్థ ప్రసాద కార్యక్రమాలకు అత్యధిక ప్రాముఖ్యత కలదని ఆలయ అర్చకులు తెలియజేస్తూ ఈ రకమైనటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన ఉభయదారులందరికీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు భక్తజనం తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లావెదురుకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ ఎంపీపీ అభ్యర్థి, పి మోహన్ మురళి కి బీఫామ్ అందజేసిన డాక్టర్ వి.ఎం థామస్ జిల్లా టిడిపి ఇన్చార్జ్ షణ్ముఖ రెడ్డి



చిత్తూరు రూరల్ కదిలించే వార్త 27 అక్టోబర్

వెదురుకుప్పం ఎంపీటీసీ అభ్యర్థి పి.మోహన్ మురళి కి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా. వి.ఎం థామస్ మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముఖ రెడ్డి,చేతుల మీదుగా బి ఫామ్ అందుకున్న పి.మోహన్ మురళి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిషన్ చందు నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు చాణిక్య ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

కుప్పం మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి రాజ్‌కుమార్ గెలుపుతోనే పట్టణ సమగ్ర అభివృద్ధి

-చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్



కుప్పం కదిలించే వార్త 27 అక్టోబర్

కూటమి బలపరిచిన కుప్పం మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి రాజ్‌కుమార్ గెలుపుతోనే కుప్పం పట్టణం ప్రగతి పథంలో నడుస్తుందని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం మండలం, దలవాయి కొత్తపల్లి గ్రామంలో మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి రాజ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్, టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ సురేష్‌లతో కలిసి బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల శ్రేణులు విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని స్థానిక ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ.. కుప్పం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమర్థుడైన నాయకుడు రాజ్‌కుమార్ చైర్మన్ అయితేనే కుప్పం క్వాలిటీ ప్రగతి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే కూటమి అభ్యర్థిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించి, కుప్పం అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. భవిష్యత్తు అంతా కూటమితోనే సాధ్యమంటూ స్థానికులు ప్రచార బృందానికి ఘనస్వాగతం పలికారు.

పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తా

-చిన్నకుదల ఎంపీటీసీ స్థానానికి లోమడ స్నేహ ఏకగ్రీవ ఎన్నిక

లింగాల కదిలించే వార్త అక్టోబర్ 27



స్థానిక సంస్థ ఎంపీటీసీ ఎన్నికలలో చిన్నకుదల ఎంపీటీసీ స్థానానికి రామన్నాతల పల్లె గ్రామానికి చెందిన లోమడ స్నేహ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లోమడ స్నేహ మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, మారెడ్డి భరత్ రెడ్డి, జోగి రెడ్డి లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి మరియు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని స్నేహ తెలిపారు.

అమ్మవారి ఆశీస్సులతో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం!

-అచ్చవెల్లి గంగమ్మను దర్శించుకుని కూటమి శ్రేణులు

-కొత్తపల్లె మాజీ సర్పంచ్ గంగాధర్ యాదవ్ సతీమణి,

పులివెందుల రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 27



పులివెందుల మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బొంగాని భారతి యాదవ్ తో పాటు పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి,, పులివెందుల నియోజకవర్గ వరిశీలకుడు సామకోటి ఆదినారాయణ, అచ్చవెల్లి గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పులివెందుల మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి భారతి యాదవ్ విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి, ఘనవిజయం చేకూర్చాలని అభ్యర్థించారు. అమ్మవారి, ఆశీస్సులు ప్రజల ఆదరణతో, కూటమి అభ్యర్థుల విజయం వరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహిళా కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్ కు జగన్మోహన్ రెడ్డి పరామర్శ

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 27



పులివెందుల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్ ని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పరామర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల సవరంలో చోటు చేసుకున్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు పులివెందులలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మున్సిపల్ నామినేషన్ల రోజున జరిగిన పోలీసుల కాల్పుల్లో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హఫీజ్ కి, పార్టీ తరఫున అండగా ఉంటామని, అధైర్యపడవద్దని వైయస్ జగన్మోహన్ రెడ్డి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా హఫీజ్ వైయస్ జగన్మోహన్ రెడ్డితో మాట్లాడుతూ పార్టీ కోసం తన అభిమాన నాయకుడు జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి కోసం ప్రాణాల సైతం లెక్కచేయకుండా పనిచేస్తామని తెలిపారు

వృద్ధులకు అన్నదానం



లింగాల కదిలించే వార్త అక్టోబర్ 27

లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలోని లీలావతి వృద్ధాశ్రమంలో మంగళవారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చంచల సుబ్బరాయుడు 29వ వర్ధంతిని పురస్కరించుకొని కుమారుడు చంచల సుబ్రహ్మణ్యం, వారి కుటుంబ సభ్యులు వృద్ధులకు మాంసాహారంతో కూడిన ఆహారాన్ని వడ్డించారు. అనంతరము వారికి వండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అనాధలకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం భగవంతునికి నైవేద్యం పెట్టినట్లేనని, ప్రతి ఒక్కరిలోనూ సేవాభావం అలవర్చుకొని అనాధలకు వృద్ధులకు సేవ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆశ్రమ నివాహకులు తదితరులు పాల్గొన్నారు

లింగాల మండలం లో 9 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం

లింగాల కదిలించే వార్త అక్టోబర్ 27



లింగాల మండల పరిధిలోని 9 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవమైనట్లు మంగళవారం మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుహాసిని తెలిపారు. ఇందులో భాగంగా 8 ఎంపీటీసీ స్థానాలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు, ఒక ఎంపీటీసీ స్థానం బిజెపి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆరవ సుహాసిని తెలిపారు. లింగాలఎంపీటీసీఓటనీ లమహేశ్వరి, కామసముద్రం ఎంపీటీసీ దేవి రెడ్డి,సంజీవరెడ్డి,ఇప్పట్ల ఎంపీటీసీ వందిళ్ళపల్లి మనోహర్రెడ్డి, చిన్నకుడాల ఎంపీటీసీలో మడస్నేహ, బోనాలఎంపిటిని కొమ్మజయరామిరెడ్డి, వెలిదండ్ల ఎంపీటీసీ గొడ్డుమర్రి అనిల్ కుమార్, పార్నపల్లె ఎంపీటీసీముక్కోళ్లరమేష్, కోమనూతల ఎంపీటీసీ నాగిరెడ్డి ప్రసన్నలు తెలుగుదేశం పార్టీకి చెందినవారు, బిజెపి పార్టీకి,చెందిన బుడమకుంట్ల సువర్ణ మురారిచింతల ఎంపీటీసీ స్థానాని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు లింగాల మండల ఎన్నికల అధికారిణి సుహాసిని తెలిపారు.

సింహాద్రిపురం జడ్పిటిసి అభ్యర్థిగా జోగి రెడ్డి భరత్ రెడ్డి నామినేషన్

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 27



కడప జడ్పీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి సుబ్రహ్మణ్యంకి తెలుగుదేశం పార్టీ సింహాద్రిపురం జడ్పీటీసీ అభ్యర్థి గా తెలుగుదేశం పార్టీ బి ఫామ్ ను మారెడ్డి భరత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థిగా తన నామినేషన్ ప్రక్రియలో భాగంగా పార్టీ బి-ఫామ్ను అధికారులకు అందజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ జడ్పిటిసి అభ్యర్థిగా అవకాశం ఇచ్చినందుకు ప్రభుత్వ నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తూ సింహాద్రిపురం మండల పరిధిలో అత్యధిక మెజార్టీ విజయం సాధిస్తానని ప్రజలకు అందరికీ అండగా నిలుస్తానని ప్రజల కష్టాలలో ఆపదల్లో అందర్నీ ఆదుకుంటానని సమస్యలకు పరిష్కారం చూపిస్తానని తెలియజేశారు.

వేముల మండలంలో టీడీపీకి పూర్వవైభవం!

-ఎనిమిదికి ఎనిమిది ఎంపీటీసీ స్థానాలు టీడీపీ ఖాతాలోకి..

-పార్థ సోదరుల పట్టు పదిలం!

వేముల కదిలించే వార్త అక్టోబర్ 27

వేముల మండల రాజకీయాల్లో పేర్ల పార్థసారథి రెడ్డి కుటుంబం మరోసారి తనదైన ముద్ర వేసింది. ప్రతికూల పరిస్థితుల్లోనూ పార్టీని, కార్యకర్తలను అంటిపెట్టుకుని సాగిన పార్థసారథి రెడ్డి కుటుంబానికి తాజా ఎన్నికల ఫలితాలు మరింత బలాన్ని చేకూర్చాయి. మండలంలోని ఎనిమిదికి ఎనిమిది ఎంపీటీసీ స్థానాలను టీడీపీ కైవసం చేసుకోవడం ఆ కుటుంబ రాజకీయ ప్రాబల్యానికి నిదర్శనంగా నిలిచింది. వేముల ఎంపీటీసీ గా పేర్ల శేషా రెడ్డి, వి. కొత్తపల్లి ఎంపీటీసీ గా వేముల ఓబులేసు, చాగలేరు ఎంపీటీసీ గా తమటం నాగభూషణం రెడ్డి, నల్లచెరువు పల్లె ఎంపీటీసీ గా మేకల జ్యోతి, గొల్లల గూడూరు గూడూరు జకరయ్య, పెద్దజుటూరు ఎంపీటీసీ గా గండు సరళ, వేల్పుల ఎంపీటీసీ షేక్ ఉస్సేన్ బీ, మీదిపెంట్ల ఎంపీటీసీ గా లావనూరు లోకేశ్వరి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ పేర్ల శేషా రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీతో సుదీర్ఘ అనుబంధం కలిగిన పార్థసారథి రెడ్డి కుటుంబం రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ పార్టీ పట్ల తన నిబద్ధతను కొనసాగించింది. ముఖ్యంగా 2019లో టీడీపీ అధికారానికి దూరమైన సమయంలోనూ కార్యకర్తలకు అండగా నిలుస్తూ, వారి కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ పార్టీ శ్రేణుల్లో ధైర్యాన్ని నింపింది. అధికారం ఉన్నా లేకున్నా కార్యకర్తలతో కలిసి నడవడమే తమ రాజకీయ బలమని ఆ కుటుంబం చాటిచెప్పింది. రాజకీయాల్లో పదవులు, అధికారం తాత్కాలికమని, కార్యకర్తల అభిమానం, ప్రజలతో ఉన్న అనుబంధమే శాశ్వతమని నిరూపించేలా పార్థ సోదరుల రాజకీయ ప్రస్థానం సాగుతోందని స్థానిక టీడీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. కష్టకాలంలో కార్యకర్తలను కాపాడుకుంటూ, పార్టీ పునాదులను బలోపేతం చేసేందుకు చేసిన కృషి ఇప్పుడు సానుకూల ఫలితాలను అందించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాజా స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని ఎనిమిది ఎంపీటీసీ స్థానాలనూ టీడీపీ కైవసం చేసుకోవడం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ విజయంతో వేముల మండలంలో టీడీపీ తన పట్టును మరింత బలోపేతం చేసుకుంది. పార్థసారథి రెడ్డి కుటుంబం పట్ల పార్టీ కార్యకర్తల్లో ఉన్న నమ్మకం, సోదరుల మధ్య సమన్వయం, పార్టీ కోసం నిరంతరం పనిచేసే తత్వం ఈ రాజకీయ విజయానికి ప్రధాన బలంగా నిలిచాయని పార్టీ వర్గాలు



విశ్లేషిస్తున్నాయి. అధికారం లేని సమయంలోనూ కార్యకర్తలకు అండగా నిలిచి.. ప్రతికూల పరిస్థితుల్లోనూ పార్టీ జెండాను వదలకుండా ముందుకు సాగిన పార్థసారథి రెడ్డి కుటుంబానికి ఎనిమిదికి ఎనిమిది ఎంపీటీసీ స్థానాల విజయం రాజకీయంగా ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. వేముల మండలంలో టీడీపీకి పూర్వవైభవం తీసుకురావడంలో పార్థ సోదరుల పాత్ర మరోసారి చర్చనీయాంశంగా మారింది.

సింహాద్రిపురం మండలంలో ఎనిమిది టీడీపీ,ఒకటి బీజేపీ ఎంపీటీసీల ఏకగ్రీవం



-వివరాలు వెల్లడించిన ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 27:

సింహాద్రిపురం మండల పరిధిలో నిర్వహించిన ఎంపీటీసీ ఎన్నికల్లో 8 స్థానాలను తెలుగుదేశం పార్టీ (టీడీపీ),ఒక స్థానాన్ని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కైవసం చేసుకుని ఏకగ్రీవంగా గెలుపొందినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీనివాసరెడ్డి అధికారికంగా వెల్లడించారు.మండలంలో ఏకగ్రీవమైన ఎంపీటీసీ స్థానాలు,గెలుపొందిన అభ్యర్థుల వివరాలను ఆయన విడుదల చేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులు ?కననూరు పుప్పాల నుజాతమ్మ (టీడీపీ) ?కోపరంగుట్టపల్లి నారప్పగారి హరిప్రసాద్ (టీడీపీ) లోమడ ఏరికిరెడ్డి హిమవంతి (టీడీపీ)?గురజాల లోమడ నాగజ్యోతి (టీడీపీ) బాలవనూరు కొత్తారెడ్డి రవిచంద్రారెడ్డి (టీడీపీ) ?సింహాద్రిపురం పెద్దవెల్లప్పగారి జయప్రద (టీడీపీ) ?బిదినంచెర్ల



జుటూరు సుకన్య (టీడీపీ) తెలికి మసగాని రమణ (టీడీపీ) ?హిమకుంట్ల వంగాల శిరీష (బీజేపీ).?మండలంలో మొత్తం 9 ఎంపీటీసీ స్థానాలకు గాను టీడీపీ 8 స్థానాలు,బీజేపీ 1 స్థానంలో విజయం సాధించినట్లు అధికారులు ధ్రువీకరించారు.ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు పార్టీ నాయకులు,స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేశారు.

మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి

-19వ వార్డులో బీజేపీ మండలాధ్యక్షుడు వై.నవీన్ విస్తృత ప్రచారం

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 27:

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో కూటమి అభ్యర్థుల తరఫున భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పులివెందుల మండల అధ్యక్షుడు వై.నవీన్ ముమ్మర ప్రచారం నిర్వహించారు.స్థానిక నాయకులు ,పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన వార్డులోని వలు ప్రాంతాల్లో పర్యటించారు.?కూటమి తరఫున చైర్మన్ అభ్యర్థిగా బరిలో ఉన్న తూగుట్ల గీత కుమారితో పాటు కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా ఈ ప్రచార కార్యక్రమం సాగింది. నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుని,కూటమి లక్ష్యాలు,అభివృద్ధి ప్రణాళికలను వివరించారు.?ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు వై.నవీన్ మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి పనిచేస్తుందని వార్డులోని స్థానిక సమస్యల పరిష్కారం,మెరుగైన మౌలిక వసతుల కల్పన కూటమి అభ్యర్థుల గెలుపుతోనే సాధ్యమవుతాయి.ప్రజల సంక్షేమం,ప్రాంత పురోగతిని కాంక్షించి 19వ వార్డు ప్రజలు కూటమి చైర్మన్,కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.?ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి శ్రేణులు,స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించండి

-12వ వార్డులో జోరుగా ఎన్నికల ప్రచారం

-ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని వైఎస్ మనోహర్ రెడ్డి,వైఎస్ కిరణ్ కుమార్ రెడ్డి పిలుపు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 27:

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగింది.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్ మనోహర్ రెడ్డి,వైఎస్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని వార్డు పరిధిలోని వీధుల్లో విస్తృతంగా పర్యటించారు. ?ఈ సందర్భంగా వారు స్థానిక ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ వార్డు సమగ్ర అభివృద్ధి,సంక్షేమ పథకాల నిరంతర అమలు కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించాలని కోరారు.చైర్మన్ అభ్యర్థితో పాటు 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి హఫీజ్ ని ఫ్యాన్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి,అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు. వార్డు సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.?ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





బీటెక్ రవి నాయకత్వంలో ఏకగ్రీవ విజయాలు

పులివెందుల రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 27

పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి నాయకత్వంలో పులివెందుల మండలంలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులు రిటర్నింగ్ అధికారి నుంచి డిక్లరేషన్లు అందుకున్నారు. ఈ.కొత్తపల్లె నుంచి మాడెం వుప్పనాథ రెడ్డి, యర్రబల్లె-2 నుంచి కడపన శ్యామల దేవి, రాగిమనుపల్లె నుంచి బండి సునీత, యర్రబల్లె-1 నుంచి రాజశేఖర్ పండితి, అచ్చవెల్లి నుంచి షరీఫ్ మహమ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికై డిక్లరేషన్లు స్వీకరించారు. బీటెక్ రవి నాయకత్వంలో పులివెందుల మండలంలో ఏకగ్రీవ విజయాలు సాధించడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.





వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం.. కడప ప్రగతి ప్రస్థానం నిరంతరం!

కడప అక్టోబర్ 27 కదిలించే వార్త

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తిరుమల తొలి గడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దివ్య సన్నిధి (దేవుని కడప) నుంచి శ్రీకార చుట్టుకున్న మన వైఎస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థి బండి దీప్తి ఎన్నికల ప్రచారం ఉల్లాసంగా, అత్యంత ఉత్సాహంగా, వైఎస్సార్‌సీపీ శ్రేణుల మంచి జోష్ మధ్య దేవుని కడప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవస్థాన పరిసర ప్రాంతాలలో జోరుగా ప్రచారాన్ని చేపట్టడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు, ప్రముఖ నాయకులు వంగవీటి నరేంద్ర వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన ప్రారంభమైందని ఈ



అరాచక పాలనను ప్రజలు అంతమొందించే రోజు దగ్గర పడ్డాయని తెలిపారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి మేయర్ అభ్యర్థి బండి దీప్తిని గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినాను నామినేషన్ కూడా వెయ్యనీయకుండా అరాచక శక్తులు అడ్డు తగిలాయని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులను సైతం భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని తెలిపారు. ఈ రాక్షస పాలన అంతం అందాలంటే మేర అభ్యర్థిగా బండి దీప్తిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగువులి వెంకటసుబ్బమ్మ దాసరి శివ తోట కృష్ణ నాగమణి మరియు డివిజన్ నాయకులు, క్షేత్రస్థాయి వైఎస్సార్‌సీపీ సమరయోధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వాల్మీకి జయంతి సందర్భంగా ఎస్ జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో 120 మందికి పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు, అల్పాహారం వితరణ కార్యక్రమం

కడప /నారాయణపేట జిల్లా, కోస్గి: అక్టోబర్ 27 కదిలించే వార్త

వాల్మీకి జయంతి సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కోస్గి ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు 120 మంది గర్భిణీ స్త్రీలు, రోగులు, వారి సహాయకులకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు, అల్పాహారం పంపిణీ చేశారు. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ సంస్థ వ్యవస్థాపకులు, జాతీయ చైర్మన్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది డాక్టర్ కొప్పుల విజయ కుమార్ ఆదేశాల మేరకు, సంస్థ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి ఎం.డి. సాధిక్ అలీ సూచనలతో, నారాయణపేట జిల్లా వైస్ చైర్మన్ మహమ్మద్ రషీద్ పాషా గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎం.డి. సాధిక్ అలీ గారు మాట్లాడుతూ, మానవ సేవే మా సంస్థ ప్రధాన లక్ష్యమని, సేవా కార్యక్రమాలతో పాటు ప్రజలకు మానవ హక్కులు, చట్టాలపై అవగాహన కల్పిస్తూ అన్యాయానికి గురైన వారికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. నారాయణ పేట జిల్లా వైస్ చైర్మన్ మహమ్మద్ రషీద్ పాషా మాట్లాడుతూ, నిరుపేదలకు, రోగులకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి ఎం.డి. సాధిక్ అలీ, మహబూబ్‌నగర్ టౌన్ ఇన్‌చార్జి ఎం. లక్ష్మీకాంత్, నారాయణపేట జిల్లా వైస్ చైర్మన్ మహమ్మద్ రషీద్ పాషా, కొడంగల్ మండల చైర్మన్ భాస్కర్, కోస్గి మండల ప్రెసిడెంట్ అంజయ్య, మహబూబ్‌నగర్ మండల చైర్మన్ రాఘవేంద్ర, మండల వైస్ చైర్మన్ ఎం. నరేష్ పాల్గొన్నారు.



టిడిపికి 8 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం



కమలాపురం కదిలించే వార్త అక్టోబర్ 27

కమలాపురం మండల పరిధిలో జరుగుతున్న ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి మండల పరిధిలో 9 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఒక్క ఎంపీటీసీ స్థానం కోర్టులో ఉండడంతో ఎనిమిది ఎంపిటిసి స్థానాలకే ఎన్నికల నిర్వహించారు ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన నామినేషన్ పత్రాలు ఎనిమిది ఎంపీ డిజిటల్ గాను 24 మంది నామినేషన్ పత్రాలు సమర్పించారు రెండు నామినేషన్ పత్రాలు చెల్లకపోవడంతో 22 మంది పోటీలో నిలిచారు అయితే మంగళవారం నామినేషన్ లో ఉపసంహరణకు చివరి రోజు కావడంతో 14 మంది తమ పత్రాలనుఉపసంహరించు కున్నారు దీంతో కోగటం ఎంపీటీసీ గా వెంకన్న పల్లి హసన్ భాష సంబటూరు ఎంపీటీసీగా పోలిచెర్ల పావని ఎల్లారెడ్డిపల్లి ఎంపీటీసీగా ఆవుల రామాంజనేయులు పెద్ద చెప్పాలి



ఎంపీటీసీగా ఆది శృతి నలింగాయపల్లి ఎంపీటీసీగా బత్తల మల్లారెడ్డి చిన్న చెప్పలి ఎంపీటీసీగా షేక్ మాబు చాన్ దేవరాజుపల్లి ఎంపీటీసీగా కే సంపూర్ణ ఎర్రగుడిపాడు ఎంపీటీసీగా వై ఎమ్ రామకృష్ణారెడ్డి తో ఎనిమిది మంది ఏకగ్రీవయ్యారు ఈ సందర్భంగా ఎన్నికల అధికారి జయసింహ అసిస్టెంట్ ఎన్నికల అధికారి కేజీయ డిక్లరేషన్ పత్రాలను అభ్యర్థులకు అందజేశారు

యాదవులను రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారు



-కూటమి మేయర్ జే బి అభ్యర్థుల గెలిపించండి

తిరుపతి రూరల్ కదిలించే వార్త 27 అక్టోబర్

తిరుపతిలో ప్రైవేట్ కళ్యాణ మండపంలో యాదవుల సమావేశం తిరుమల శ్రీవారి మొదటి దర్శనం చేసుకునే యాదవ కుటుంబ సభ్యులను రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారని, కూటమి ప్రభుత్వం యాదవులకు పెద్దపీట వేస్తుందని తిరువతి కూటమి మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ అన్నారు. తిరుపతిలో మంగళవారం యాదవ సంఘం ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను యాదవులతో కలిసి పెరిగాను, యాదవులను నేను ఏదో అన్నానని అసత్య ప్రచారం చేస్తున్నారు. ప్రమాణపూర్తిగా నేను ఒక్క మాట కూడా అనలేదు. తిరువతిలో అబ్బాకొడుకులు మేయర్ గా యాదవ మహిళను పెట్టి ఏ పని చేయనివ్వకుండా రబ్బర్ స్టాంప్ లాగా వాడుకున్నారు. ఇవ్వుడు మరో యాదవులను బలి చేయాలని చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం 14 మంది యాదవ కుటుంబ సభ్యులకు కార్పొరేటర్లుగా అవకాశం ఇచ్చింది. కూటమి అభ్యర్థులను, మేయర్ గా నాకు అండగా నిలుస్తున్నందుకు నాకు చాల సంతోషంగా ఉంది. ప్రతి ఒక్కరు నవంబర్ 1న ఓటు హక్కుతో సమాధానం చెప్పాలని ప్రార్థించారు. కార్యక్రమంలో తిరువతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తాతయ్యగుంట చైర్మన్ మహేష్ యాదవ్, హేమంత్ యాదవ్ .కుల సంఘం యాదవ్ నాయకులు పాల్గొన్నారు.

తిరుపతి కార్పొరేషన్ పరిధిలో జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం: ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించిన తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి ఎమ్మెల్యే ఆరణ శ్రీనివాసులు



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 27 అక్టోబర్


గడపగడపకూ అభివృద్ధి నినాదం: జేబీ శ్రీనివాస్ బట్టే వెంకట కీర్తి గారి తరపున తుడా చైర్మన్ ప్రచారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో నగరంలో ప్రచారం సందడి ఊవందుకుంది. ఈరోజు కార్పొరేషన్ వరిధిలోని 32 వ డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కూటమి మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ ,డివిజన్ అభ్యర్థి కీర్తి గారి తరుపున తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ తిరువతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. నాయకులందరూ డివిజన్‌లోని ప్రతి గడప కూ వెళ్లి,ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ కూటమి తరుపున 32 వ డివిజన్ తెదేపా అభ్యర్థి బట్టే వెంకట కీర్తి గారిని మరియు మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారానికి విచ్చేసిన డా. డాలర్స్ దివాకర్ రెడ్డి సుగుణమ్మ ఆరణి శ్రీనివాసులు మరియు మేయర్ మరియు డివిజన్ అభ్యర్థులకు డివిజన్ ప్రజలు హారతులు పట్టి,



పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ:గతంలో తిరుపతి నగర అభివృద్ధికి, పచ్చదనం మరియు సుందరీకరణకు చేసిన కృషిని ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో డివిజన్ పరిధిలో మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ, త్రాగునీరు, రహదారుల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్న నాయకులు, ఎన్నికల అనంతరం వాటిని వెంటనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. మహిళల సంక్షేమం, నగర పరిశుభ్రత, పచ్చదనం పెంపుదలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటు వేసి అభ్యర్థులను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం సభ్యులు, అభిమానులు పాల్గొని ప్రచారాన్ని జయప్రదం చేశారు.

శ్రీవారి ఆలయం ఎదుట రీల్స్ ఘటన: బాధ్యులపై కేసు, నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్య

తిరుమల కదిలించే వార్త 27 అక్టోబర్



శ్రీవారి ఆలయం ఎదుట నృత్యం చేస్తూ రీల్స్ చిత్రీకరించిన ఘటనపై తక్షణమే స్పందించిన టీటీడీ సదరు వ్యక్తులపై తిరుమల 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడమైనది. ఘటన సమయంలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై క్రమశిక్షణ చర్య తీసుకోవడం జరిగింది. ఆలయ పరినరాలు మరియు మాడ వీధుల్లో రీల్స్, వీడియోల చిత్రీకరణ పూర్తిగా నిషేధం. ఆలయ పవిత్రతకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. భక్తులు కూడా ఆలయ పవిత్రతను కాపాడేందుకు సహకరించాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

జగన్ కంచుకోట పులివెందులలో కూటమి జెండా..

-ఏకగ్రీవంగా జడ్పీటీసీ సభ్యుల ఎన్నిక!!



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 27

పులివెందుల నియోజకవర్గం వైఎస్ జగన్‌కు కంచుకోటగా పేరొందినప్పటికీ, పులివెందులలో మారుతున్న రాజకీయ సమీకరణాలకు ఈ ఏకగ్రీవ ఎన్నికలు నిదర్శనం అని టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. సింహాద్రిపురం, తొండూరు జడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికై సత్తా చాటారు. కడప జిల్లా జడ్పీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా సింహాద్రిపురం జడ్పీటీసీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మారెడ్డి భరత్ రెడ్డి , తొండూరు జడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికైన శివ మోహన్ రెడ్డి డిక్లరేషన్లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, పుత్తా నరసింహ రెడ్డి పాల్గొన్నారు.

సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డి కన్నుమూత

-భూమిరెడ్డి ఉమాదేవి కరుణాకర్ రెడ్డి మృతికి సంతాపం



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 27

పులివెందుల సీనియర్ న్యాయవాది, అందరి శ్రేయోభిలాషి కరుణాకర్ రెడ్డి మంగళవారం తెల్లవారుజామున స్వర్గస్తులయ్యారు. ఆయన పులివెందుల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా,పులివెందుల కోర్టు ఏజీపీగా,ఏపీపీగా సేవలందించారు. న్యాయవాద వృత్తిలో దాదాపు 50 ఏళ్ల పాటు సేవలందించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. గొప్ప కుటుంబంలో జన్మించిన ఆయన మృతి పట్ల న్యాయవాదులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి సతీమణి ఉమాదేవి ఆయన మృతికి సంతాపం తెలిపి నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

లింగాల మండలం లో 9 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం

లింగాల కదిలించే వార్త అక్టోబర్ 27



లింగాల మండల వరిధిలోని 9 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవమైనట్లు మంగళవారం మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుహాసిని తెలిపారు. ఇందులో భాగంగా 8 ఎంపీటీసీ స్థానాలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు, ఒక ఎంపీటీసీ స్థానం బిజెపి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆరవ సుహాసిని తెలిపారు. లింగాల ఎంపీటీసీఓటనీలమహేశ్వరి,కామనముద్రం ఎంపీటీసీ దేవి రెడ్డి సంజీవరెడ్డి,ఇప్పట్ల ఎంపీటీసీ వందిళ్ళపల్లి మనోహర్‌రెడ్డి, చిన్నకుడాల ఎంపీటీసీలో మడస్నేహ, బోనాల ఎంపిటిసి కొమ్మజయ రామిరెడ్డి, వెలిదండ్ల ఎంపీటీసీ గొడ్డుమర్రి అనిల్ కుమార్, పార్నపల్లె ఎంపీటీసీముక్కోళ్లరమేష్, కోమనూతల ఎంపీటీసీ నాగిరెడ్డి ప్రసన్నలు తెలుగుదేశం పార్టీకి చెందినవారు, బిజెపి పార్టీకి చెందిన బుడమకుంట్ల సువర్ణ మురారిచింతల ఎంపీటీసీ స్థానాని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు లింగాల మండల ఎన్నికల అధికారిణి సుహాసిని తెలిపారు.

ఫ్యాన్స్ గుర్తుకు ఓటు వేయండి- అభివృద్ధికి సహకరించండి

-ఇంటింటా ప్రచారంలో వైఎస్ ప్రమీలమ్మ.



పులివెందుల, కదిలించే వార్త అక్టోబర్ 27:

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా బరిలో ఉన్న వైఎస్ ప్రమీలమ్మ పులివెందుల పట్టణంలోని పలు వార్డుల్లో వైసిపి మహిళ కార్యకర్తలతో, కలిసి మంగళవారం విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టారు.. కూటమి ప్రభుత్వ సవాళ్ల నడుమ మిగిలిన వార్డుల్లో పట్టు సాధించేందుకు వైసీపీ శ్రేణులు ఈ ప్రచారాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ప్రమీలమ్మ వార్డుల్లో పర్యటిస్తున్న క్రమంలో స్థానిక మహిళలు ఇళ్ల వద్ద హారతులు పట్టి, ఆప్యాయంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వైఎస్ ప్రమీలమ్మ మాట్లాడుతూ, పులివెందుల వట్టణ సమగ్ర అభివృద్ధికి వైఎస్సార్ కుటుంబం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ, వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించాలని కోరారు. మిగిలిన స్థానాల్లో ఘన విజయం సాధించడమే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు వార్డుల్లో దూసుకుపోతున్నాయి. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు.

ఇంటింటి ప్రచారంలో బండి ప్రభాకర్



కడప అక్టోబర్ 27 కదిలించే వార్త

నగరంలోని 54 డివిజన్ లో తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి బండి ప్రభాకర్ మంగళవారం ఇంటిని ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కడపలో కూటమి ప్రభుత్వం ఉండడం వలన వేగంగా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. 54 డివిజన్ లో ఉన్న అన్ని సమస్యలను తీరుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. నగరం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే మేయర్ అభ్యర్థిని మట్టి నువర్ణను గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వంలో వైసిపి పాలనలో అభివృద్ధి కుంటూ పడిందని కూటమి ప్రభుత్వం అధికారం లేపించిన వెంటనే పాలనను గాడిలో పెట్టేందుకు కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, డివిజనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కూటమి అభ్యర్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

సామంచి శ్రీనివాస్ గారి గెలుపే లక్ష్యంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రచారం

-తిరుపతి నగర పాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో 21వ డివిజన్‌లో ఎన్డీయే కూటమి ప్రచారం జోరందుకుంది.





తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 27 అక్టోబర్

కూటమి బలపరిచిన భాజపా పార్టీ అభ్యర్థి సామంచి శ్రీనివాస్ గారికి మద్దతుగా తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి డివిజన్ పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని ప్రతి గడపకూ వెళ్తూ, ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తిరుపతి నగర సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని,21వ డివిజన్ ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి, నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు సామంచి శ్రీనివాస్ అని ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. 21వ డివిజన్‌ను ఒక ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతామని, డబుల్ ఇంజన్ సర్కార్ సహకారంతో తిరుపతి రూపురేఖలు మారుస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమిలోని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల డివిజన్ నేతలు, మహిళా విభాగం నేతలు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న భారత ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్



తిరుపతి రూరల్ కదిలించే వార్త 27 అక్టోబర్

తిరుచానూరులోని శ్రీ వద్మావతి అమ్మవారి ఆలయాన్ని భారత ఉపరాష్ట్రపతి గౌరవనీయులు శ్రీ సి.పి. రాధాకృష్ణన్ మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, జేఈవో డా. ఎ. శరత్, ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నాని తదితరులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణ, మంగళవాయిద్యాల నడుమ సంప్రదాయబద్ధంగా ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి సంప్రదాయ వస్త్రధారణలో ధ్వజస్తంభాన్ని దర్శించుకుని, శ్రీ వద్మావతి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం ఆశీర్వాద మండపంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలను గౌరవ ఉపరాష్ట్రపతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు రాంమూర్తి. డాలర్ దివాకర్ రెడ్డి, సీవీఎస్వో శ్రీ కె.వి. మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, విజీవో గిరిధర, డిప్యూటీ ఈవోలు హరీంద్రనాథ్, సెల్వం, ఏఈవో శ్రీ దేవరాజులు, ఏవీఎస్వోలు శ్రీహరి రావు, జి. చంద్ర, సూపరింటెండెంట్లు మునిచంగల్రాయులు, సురేష్, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ కాండిల్ ర్యాలీ నిర్వహణ.

-తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు. ఆధ్వర్యంలో కాండిల్ ర్యాలీ.

-పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించిన పోలీస్ అధికారులు, సిబ్బంది.

-అమరవీరుల త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ విధి నిర్వహణకు అంకితమవ్వాలనే సందేశం.



తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 27 అక్టోబర్

తిరుపతిలో పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ లితిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పోలీస్ అధికారులు, సిబ్బంది పేరేడ్ మైదానము నందు కాండిల్ ర్యాలీ నిర్వహించారు. దేశ ప్రజల భద్రత, శాంతిభద్రతల వరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల ధైర్యసాహసాలు, త్యాగనిరతి, విధి నిర్వహణలో వారు ప్రదర్శించిన అంకితభావాన్ని స్మరించుకున్నారు. దేశ సేవలో ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు పోలీస్ శాఖకు, భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగస్ఫూర్తిని ప్రతి పోలీస్ సిబ్బంది ఆదర్శంగా తీసుకుని, ప్రజల రక్షణకు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని లిజిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

-స్కానింగ్ సెంటర్లపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

-జిల్లా పీసీపీఎన్‌డీటీ నోడల్ అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్

కడప, కదిలించే వార్త అక్టోబర్ 27:

గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పీసీపీఎన్‌డీటీ నోడల్ అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన కడప డివిజన్ సబ్ డిస్ట్రిక్ట్ లెవల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాలను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో లింగ వివక్ష నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. స్కానింగ్ సెంటర్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయడంతో పాటు, అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలను గుర్తించేందుకు డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని సూచించారు. ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు గుర్తిస్తే సంబంధిత స్కానింగ్ సెంటర్లపై పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.



అనంతరం ఇన్‌చార్జి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ గర్భస్రావాలకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ రబ్బానీ, డాక్టర్ బాలకృష్ణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శ్రీపతి, ఉషారాణి, ఐసీడీఎస్ ప్రతినిధి సుగుణ, డిప్యూటీ డెమో ప్రసన్నలత, డిప్యూటీ హెచ్ఈవో కుమారి తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ ఎన్నికల విధుల సిబ్బందికి 29న ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

-కమిషనర్ ఎం.శివ తనూజ వెల్లడి

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 27:

పులివెందుల పురపాలక సంఘం వరిధిలో నిర్వహించనున్న రెండవ సాధారణ మునిసిపల్ ఎన్నికలు-2026 విధులకు నియమించబడిన సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు మునిసిపల్ కమిషనర్ ఎం.శివ తనూజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.?పులివెందుల పట్టణంలోని అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అక్టోబర్ 29వ తేదీన ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఈ ఫెసిలిటేషన్ సెంటర్ పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు.మునిసిపల్ చైర్‌పర్సన్ మరియు వార్డు సభ్యుల ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గుర్తింపు కార్డులు తప్పనిసరి ఎన్నికల విధులకు కేటాయించబడిన ఉద్యోగులు తమ ఎన్నికల విధుల నియామక ఉత్తర్వులతో పాటు ఓటరు గుర్తింపు కార్డు మరియు ఆధార్ కార్డులను వెంట తెచ్చుకుని,నిర్దేశిత సమయంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు.



అనంతపురం నగరంలోని 52వ, 5వ, 44వ వార్డుల్లో చీనూ కూటమి అభ్యర్థి మేయర్ కు మద్దతుగా ప్రచారం







అనంతపురం, కదిలించే వార్త, అక్టోబరు 27 :

ఈరోజు అనంతపురం నగరంలోని 52వ, 5వ, 44వ వార్డుల్లో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ పైలా నరసింహయ్య తో పాటు జైపాల్ యాదవ్ టీమ్ (రాఖఖ) ఇంటింటి ప్రచారం నిర్వహించింది.ఈ సందర్భంగా చీనూ కూటమి మేయర్ అభ్యర్థి శ్రీ కోట్ల అజేష్ బాబు యాదవ్ కి, అలాగే ఆయా వార్డుల్లోని కూటమి కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ, నగర అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మెరుగైన పౌర సేవల కోసం ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ సీనియర్ నాయకులు పైలా నరసింహయ్య, అశ్వర్థ ,జైపాల్ యాదవ్ టీమ్ (రాఖఖ) ప్రజలతో మమేకమై ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం







-ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి జకియా ఖానమ్ ప్రచారం

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 27:--

ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్సీ, డిప్యూటీ స్పీకర్ జకియా ఖానమ్ మంగళవారం సాయంత్రం ధర్మవరం పట్టణంలోని 1వ వార్డు గుడ్‌సెట్ కొట్టాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ తరఫున 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సాకే లక్ష్మీదేవికి మద్దతుగా ఆమె వార్డులో పర్యటించి స్థానిక ప్రజలను కలుసుకున్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సాదిక్ భాష, ఫైరోజ్‌తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. వార్డులోని ప్రజలను నేరుగా కలుసుకుంటూ బీజేపీ అభ్యర్థి సాకే లక్ష్మీదేవికి మద్దతు తెలిపి, ఆమెను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గుడ్‌సెట్ కొట్టాల్లో నిర్వహించిన ప్రచారంలో భాగంగా సాకే లక్ష్మీదేవికి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని జకియా ఖానమ్, హరీష్ బాబు తదితర నాయకులు ప్రజలను కోరారు. ధర్మవరం మున్సిపాలిటీలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి ప్రజలు తమ మద్దతు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థి విజయానికి కృషి చేశారు.



ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి హరీష్ బాబు విస్తృత ప్రచారం









-సైకిల్, కమలం గుర్తులకు ఓటేయండి.. ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి


-ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థుల విజయానికి హరీష్ బాబు విస్తృత ప్రచారం

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 27:--

ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజల మద్దతు కూడగట్టే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ధర్మవరం మున్సిపాలిటీ చైర్మన్ పదవికి తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న పరిశే సుధాకర్‌తో పాటు, వివిధ వార్డుల్లో పోటీ చేస్తున్న ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 9వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి తులసి దాస్, 10వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి గుద్దేటి శివప్రసాద్, 16వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి కృష్ణపురం రజియా బేగం, 6వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి వడిత్య సోమ్లా నాయక్, 43వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి శంకరప్పస్వామిలతో కలిసి ఆయా వార్డుల్లో హరీష్ బాబు పర్యటించారు. స్థానిక ప్రజలను కలుసుకుంటూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు. చైర్మన్ అభ్యర్థి వరిశే సుధాకర్‌కు సైకిల్ గుర్తుపై, టిడిపి కౌన్సిలర్ అభ్యర్థుల సైకిల్ గుర్తుపై అలాగే బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులకు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి, తమ వరిధిలోని అభ్యర్థుల విజయానికి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు తెలియజేసి ఎన్నికల్లో విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థుల విజయానికి కృషి చేశారు.

విజయంతో తిరిగి రండి







-ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

-అనంతపురం క్యాంప్ కార్యాలయంలో బి-ఫారాల అందజేత

-రెబల్స్ ఉపసంహరణ, అధికారులకు బి-ఫారాల సమర్పణపై ఎమ్మెల్యే ప్రత్యేక్ష పర్యవేక్షణ

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 27 :

బీ-ఫారాలు అందుకున్న వారంతా విజయంతో తిరిగి రావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను అధికారికంగా బరిలోకి దించే ప్రక్రియను వేగవంతం చేశారు. మంగళవారం అనంతపురంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వరిధిలోని 6మండలాల ముఖ్య నాయకుల సమక్షంలో అభ్యర్థులకు పార్టీ అధికారిక బి-ఫారాలను అందజేశారు. పరిటాల కుటుంబానికి మొదటి నుంచి ఉన్న రాజకీయ సెంటిమెంట్‌ను పాటిస్తూ.. కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల ఎంపీటీసీ అభ్యర్థి బి-ఫారాన్ని గ్రామ నాయకులకు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాధారణంగా ప్రతి ఎన్నికల ప్రచారాన్ని ముత్తవకుంట్ల గ్రామం నుంచే ప్రారంభించడం పరిటాల కుటుంబానికి ఆనవాయితీగా వస్తోందని, అదే సెంటిమెంట్‌తో ఇవాళ బి-ఫారాల పంపిణీని కూడా అక్కడి నుంచే మొదలుపెట్టామని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు. ఎన్నికల్లో కూటమి విజయావకాశాలను దెబ్బతీయకుండా ఉండేందుకు ఎమ్మెల్యే సునీత వ్యూహాత్మకంగా వ్యవహరించారు. ఒకే ఎంపీటీసీ స్థానానికి పార్టీ తరఫున ఇద్దరు లేదా ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉన్న చోట, వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. పార్టీ క్రమశిక్షణ, భవిష్యత్తు అవకాశాలను వివరించారు. మిగిలిన వారితో నామినేషన్లు విత్‌డ్రా చేయించేలా స్థానిక ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అందరూ కలిసికట్టుగా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసమే పనిచేయాలని సూచించారు. క్యాంప్ కార్యాలయంలో బి-ఫారాలు తీసుకున్న అభ్యర్థులు, వాటిని సక్రమంగా, గడువులోగా సంబంధిత ఎన్నికల అధికారులకు అందజేశారా లేదా అనే విషయాలపై స్వయంగా పర్యవేక్షించారు. సాంకేతిక లోపాలు రాకుండా చూసుకోవాలని, నామినేషన్ల ప్రక్రియ సజావుగా ముగిసేలా ప్రతి మండలం నుంచి ముఖ్య నాయకులు బాధ్యత తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని 6మండలాల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్య నాయకులు, జెడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం పట్టణం సుందరంగా తయారవుతుంది.. అమిలినేని యశ్వంత్















-కూటమి చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించండి

-పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో చైర్మన్ అభ్యర్థి, కౌన్సిలర్ అభ్యర్థులతో కలసి పాల్గొన్న అమిలినేని యశ్వంత్..

కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 27 :

కళ్యాణదుర్గం మున్సిపాలిటీని సర్వాంగా సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు పట్టణ ప్రజల సహకారం అవసరమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తనయుడు అమిలినేని యశ్వంత్ పేర్కొన్నారు..నేడు కళ్యాణదుర్గం పట్టణంలో కూటమి చైర్మన్ అభ్యర్థి బుట్టా లక్ష్మీతిమ్మరాజు, కౌన్సిలర్ అభ్యర్థుల తరుపున ఎమ్మెల్యే తనయుడు అమిలినేని యశ్వంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా అమిలినేని యశ్వంత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మున్సిపాలిటీలో మన చైర్మన్ కానీ, కౌన్సిలర్లు కానీ లేకపోవడంతో నిధులు ఉన్నప్పటికీ అభివృద్ధి కుంటువడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థించారు..ఎప్పుడైతే మున్సిపాలిటీలో పూర్తి కోరం ఉంటుందో అప్పుడు పట్టణం అభివృద్ధి చెందడంతో పాటు సుందర నగరంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందని ప్రజలు ఇప్పుడు జరిగిన అభివృద్ధిని చూసి మరింత అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ప్రజా సేవే లక్ష్యంగా స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు

-జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు బి-ఫారాలు అందజేత

-బీజేపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు బి-ఫారాలు అందించిన హరీష్ బాబు

-నియోజకవర్గంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు బి-ఫారాలు అందించిన మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబు

-ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యత కావాలి.... ....హరీష్ బాబు

-ఎన్డీఏ కూటమి సమన్వయంతో అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి.... ....హరీష్ బాబు





ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 27:--

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమిలో భాగంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరఫున ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు మంగళవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబు బీ-ఫారాలు (ఖీశీతీఎ-దీ) అందించారు. ధర్మవరం నియోజకవర్గంలో తాడిమరి, ముదిగుబ్బ మండలాల జడ్పీటీసీ స్థానాలతో పాటు నాలుగు మండలాల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలకు బీజేపీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు పార్టీ అధికారిక అభ్యర్థిత్వానికి సంబంధించిన బీ-ఫారాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేసి, ప్రజల మద్దతుతో విజయం సాధించేందుకు కృషి చేయాలని హరీష్ బాబు వారిని సూచించారు.



-జడ్పీటీసీ అభ్యర్థులు:-...వారి వివరాలు..

తాడిమరి మండల జడ్పీటీసీ అభ్యర్థి దేవర రాము, ముదిగుబ్బ మండల జడ్పీటీసీ అభ్యర్థి గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్‌లకు హరీష్ బాబు బీ-ఫారాలను అందజేశారు.

-ఎంపీటీసీ అభ్యర్థులు:-...

ధర్మవరం నియోజకవర్గ వరిధిలోని వివిధ ఎంపీటీసీ స్థానాలకు బీజేపీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు కూడా బీ-ఫారాలు అందజేశారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి:

-ధర్మవరం రూరల్:- పోతుకుంట ఎంపీటీసీ అభ్యర్థి అంగజాల రాజశేఖర్.

లిలిబత్తలపల్లి:- బత్తలపల్లి--2 ఎంపీటీసీ అభ్యర్థి చిన్న పెద్దలు, డి. చెర్లోపల్లి ఎంపీటీసీ అభ్యర్థి వెంకటేశ్వర రెడ్డి, అప్రాచెరువు ఎంపీటీసీ అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి,

-తాడిమరి:- దాడితోట ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి, పెద్దకోట్ల ఎంపీటీసీ అభ్యర్థి తర్వేటి రత్నమ్మ

ముదిగుబ్బ:- ముక్తాపురం అభ్యర్థి లక్ష్మీపతి నాయుడు, చిన్నకోట్ల అభ్యర్థి ని. రత్నమ్మ, ఏనుములవారిపల్లి అభ్యర్థి బి. జ్యోతి బాయి, మల్లేపల్లి--1 అభ్యర్థి శోభా దేవి. బీజేపీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని, గ్రామాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందేందుకు కృషి చేయాలని సూచించారు. ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పార్టీల సమన్వయంతో ఎన్నికల్లో ముందుకు సాగుతూ, పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అనంతపురం అభివృద్ధి, కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఆకర్షితులై టీడీపీలో చేసిన వైసీపీ నాయకుడు వెంకటేష్ గౌడ్ గారు

-అర్బన్ టీడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిక

-పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 27 :

వైసీపీ నాయకుడు, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వెంకటేష్ గౌడ్ గారు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ వథకాలు, ప్రజాపాలనకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి మద్దతుగా నిలవాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు గుర్రం నాగభూషణం, పావురాల శేఖర్, సుంకన్న, దాదు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

జనసేన అభ్యర్థులకు బీ-ఫారాల పంపిణీ

-విజయమే లక్ష్యంగా సమన్వయంతో ముందుకు సాగాలి

-తుమ్మలపల్లి రమేష్

జగ్గంపేట, అక్టోబర్ 27(కదిలించే వార్త):

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జగ్గంపేట నియోజకవర్గ వరిధిలో జనసేన పార్టీ తరఫున ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ బీ-ఫారాలను అందజేశారు.జగ్గంపేటలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ మండలాలు, గ్రామాల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీ-ఫారాలను అందజేసి ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సమన్వయంతో ముందుకు సాగాలని తుమ్మలపల్లి రమేష్ సూచించారు. పార్టీ అధిష్ఠానం సూచనలు, కూటమి సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లి జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల జడ్పీటీసీ అభ్యర్థి మంగిన గన్ని లక్ష్మి శ్రీనివాస్తో పాటు రామచంద్రపురం ఎంపీటీసీ అభ్యర్థి, గెద్దనాపల్లి జడ్పీటీసీ అభ్యర్థి, కిర్లంపూడి-3వ ఎంపీటీసీ అభ్యర్థిని, ఉప్పలపాడు, సూరంపాలెం, నీలాద్రిరావుపేట, మల్లేపల్లి, జగ్గంపేట-3వ ఎంపీటీసీ, రామవరం-2, రాజపూడి-1, కాట్రావులపల్లి, గోకవరం-4వ ఎంపీటీసీ, అచ్యుతాపురం, కొత్తపల్లి తదితర ప్రాంతాల ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు పాల్గొన్నారు.బీ-ఫారాలు అందుకున్న అభ్యర్థులు పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి జనసేన అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని తెలిపారు.



అనంతలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి ప్రచారానికి అనూహ్య స్పందన







-సప్తగిరి సర్కిల్ నుంచి విద్యుత్ నగర్ సర్కిల్ వరకు రోడ్ షో

-పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కూటమి నాయకులు

-డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యం.. పురందేశ్వరి

-ఈ ఎన్నికల్లో గొడ్డలి పార్టీకి బుద్ధి చెప్పాలన్న దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 27 :

డబుల్ ఇంజన్ సర్కార్ లో జరుగుతున్న అభివృద్ధి మరింతగా కొనసాగాలంటే.. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని.. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె అనంతపురంలో పర్యటించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన రోడ్ షోలో ఆమె పాల్గొన్నారు. ఈరోజు షో నందు ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ సప్తగిరి సర్కిల్ నుండి విద్యుత్ నగర్ సర్కిల్ వరకు నిర్వహించిన రోడ్ షోకు ప్రజల నుండి అనూహ్య స్పందన కనిపించింది. కూటమి నాయకులు కూడా ఈ ప్రచారంలో భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు, విధ్వంసకర పాలన సాగిందని మండిపడ్డారు. డబుల్ ఇంజన్ సర్కార్‌ను గెలిపిస్తే ఆంధ్రప్రదేశ్ అక్షర క్రమంలోనే కాదు, అభివృద్ధిలోనూ అగ్రగామిగా నిలుస్తుందని నాడు చెప్పామన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఊహించని స్థాయిలో మెజార్టీ ఇచ్చారన్నారు. నేడు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గారిలా త్రిశక్తి నేతృత్వంలో ఆ అభివృద్ధి కళ్ళముందే జరుగుతోందని స్పష్టం చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు కియా పరిశ్రమను అనంతపురానికి తీసుకొస్తే, నేడు 57 వేల కోట్ల రూపాయల మోటార్ వెహికల్ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. జిల్లా నేడు విండ్, సోలార్ ఎనర్జీతో పాటు పారిశ్రామిక పరికరాల తయారీ కేంద్రంగా మారుతోందన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక అనంతపురంలో ఉద్యాన పంటలైన అరటి తదితర ఉత్పత్తులు విదేశాలకు సైతం ఎగుమతి అయ్యాయని, కిసాన్ రైలు ద్వారా రైతులకు ఎంతో మేలు జరిగిందని వివరించారు. అమృత్ 2 స్కీమ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రహదారుల నిర్మాణాలకు కేంద్రం ఇస్తున్న నిధులను కూటమి ప్రభుత్వం అందిపుచ్చుకుంటోందని చెప్పారు. గత ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన 145 కోట్ల మంచినీటి నిధులలో కేవలం 75 కోట్లు ఖర్చు పెట్టి మిగిలినవి దారిమళ్లించి ప్రజలను వంచించిందని ధ్వజమెత్తారు. అనంతపురం అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్రంలో అగ్రగామిగా నిలబడాలన్నా బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ బాబు గారిని మరియు 62 డివిజన్లలోని ఎన్డీఏ కూటమి అభ్యర్థులందరినీ గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో రెండున్నరేళ్లుగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. గతంలో గొడ్డలి పార్టీ విధానాలతో రాష్ట్రంతో పాటు అనంతపురం వెనుకబడిందన్నారు. కేంద్రం, రాష్ట్రం, స్థానికంగా ఒకే ప్రభుత్వం ఉంటుందని.. అందుకే కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

యువ క్రికెటర్లు రాణించి జాతీయ స్థాయికి ఎదగాలి







-అనంతలో ముగిసిన ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ రెండవ దశ అండర్ 15 కార్యక్రమం

-జిల్లా వ్యాప్తంగా 500 మందికి పైగా హాజరు క్రికెట్ చరిత్రలో రికార్డు

-మచ్చా రామలింగారెడ్డి

-చైర్మన్ ఆర్.డీ.టి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 27 :

యువ క్రికెటర్లు రాబోవు రోజుల్లో క్రికెట్ లో రాణించి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయికి ఎదిగి జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆర్డిటి సంస్థ ఇస్తున్న ప్రోత్సాహాన్ని ప్రతి ఒక్క యువ క్రికెటర్ ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతోనే ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ కార్యక్రమం జరుగుతున్నదని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని 14 కేంద్రాలలో ఆర్డిటి నిర్వహించిన రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ లో రెండవ దశలో అండర్ 15 విభాగంలో 500 మందికి పైగా క్రికెటర్లు పాల్గొన్నారు వారి ప్రతిభని సెలెక్టర్లు గమనించారని అంతకుముందు నిర్వహించిన మొదటి విడతలో రెండు వేల మంది పైగా యువ క్రికెటర్లు పాల్గొనడం జిల్లా క్రికెట్ చరిత్రలో ఇది ఒక రికార్డ్ అని భవిష్యత్తులో జిల్లాలో యువ క్రికెటర్లకు కొరత లేదని ఈ కార్యక్రమం నిరూపించిందని రాబోవు రోజుల్లో క్రికెట్లో రాణించి జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి రంజీ క్రీడాకారులు కావాలన్నదే ఆర్డిటి మంచో ఫెర్రర్ లక్ష్యం అని అందుకోసం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించే కార్యక్రమాన్ని మంచో ఫెర్రర్ గారు నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జిల్లాలోని యువ క్రికెటర్లందరూ ఉపయోగించుకున్నారని ఇది ఒక మంచి శుభ పరిణామం అని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారు అనంతపురం నగరంలోని ఆర్డిటి క్రీడా గ్రామంలోని క్రీడా మైదానం నందు ఆర్డిటి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రతిభాన్వేషణ ఎంపికలను నిర్వహించింది. రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ రెండవ దశ అండర్ 15 కార్యక్రమం ముగిసింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ఆర్డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి, సెలెక్టర్లు యోగానంద , విజయ్ రాజు, రాజేశ్వరి, హరినాథ్ రెడ్డి, రఫీ రాజశేఖర్ ఈనాయతుల్లా ఆర్డిటి గ్రాస్‌రూట్స్ కోఆర్డినేటర్ కె.ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి యువ క్రికెటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఆర్డిటి ఈ నూతన చొరవ తీసుకుందని, ప్రతిభాన్వేషణ కోసం అనంతపురం నగరంలోని చుట్టుపక్క ప్రాంతాల్లో ఉన్నటువంటి యువ క్రీడాకారులు సమావేశమవడం ఆనందంగా ఉందని, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి కోచింగ్ శిబిరాలకు పంపుతాము అని తెలిపారు. అనంతపురం నుంచి ప్రతిభ ఉన్న ఎందరో క్రికెటర్లు ఆర్డిటి స్టేడియంను ఉపయోగించుకొని రంజీ ట్రోఫీ ఆటగాళ్లు కాగలిగారని, టాలెంట్ హంట్ ఎంపికల ద్వారా ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తిస్తున్నామని, గ్రామీణ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు సరైన క్రికెట్ సౌకర్యాలను వినియోగించుకునేలా చూడటానికి మాజీ భారత, ఆంధ్ర ఆటగాళ్లతో కలిసి చీజూ, రాష్ట్ర జట్ల శిబిరాల వంటి శిబిరాలను నిర్వహించాలనుకుంటున్నామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించి, వారికి మరింత శిక్షణ ఇవ్వడమే మోంచో ఫెర్రర్ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి క్రికెట్ కోచ్లు అనంతపురం ఆర్ డి టి కోచ్ ఇనైతుల్లా రఫీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 90 మంది ఆటగాళ్లు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం పులివెందుల నుండే













-పోలీసులు చంద్రబాబు కోసం కాకుండా రాజ్యాంగం కోసం పనిచేయాలి

-ప్రతిఘటించండి, పర్యావసానాలను నేను చూసుకుంటా

-పులివెందుల కార్యకర్తల భేటీలో వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ పిలుపు

- పులివెందుల గడ్డపై సంచలన సవాల్ వైఎస్ జగన్

పులివెందుల, కదిలించే వార్త, అక్టోబర్ 27

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల కోసం రాజ్యాంగ పరిరక్షణ పోరాటం పులివెందుల నుండే ప్రారంభమవుతుందని, పోలీసులు చంద్రబాబు కోసం కాకుండా రాజ్యాంగం కోసం పనిచేయాలని, ప్రత్యర్థుల బలవంతపు చర్యలను ప్రతిఘటించాలని వైఎస్ఆర్‌సిపి అధినేత కార్యకర్తల సమావేశంలో పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల రెండు రోజుల పర్యటనలో భాగంగా పులివెందుల చేరుకున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందులలోని ఆడిటోరియం నందు స్థానిక సంస్థల ఎన్నికల కోసం కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న అరాచక విధానాలపై పోరాడతామని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో శకుని మాయాపాచికలతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేస్తున్నారని, కూటమి ప్రభుత్వ దౌర్జన్యాలు, అధికారుల ఏకపక్ష వైఖరిపై నివ్వులు చెరిగారు.గతంలో పోలింగ్ బూత్‌ల రిగ్గింగ్ గురించి విన్నామని,ఇప్పుడు చంద్రబాబు ఏకంగా నామినేషన్ కేంద్రాలనే ఆక్రమించి నామినేషన్ల రిగ్గింగ్‌కు తెరలేపారని జగన్ విమర్శించారు.ప్రత్యర్థులను పోటీకి రానివ్వకుండా అడ్డుకుని ఏకగ్రీవాలంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు.నువ్వు పోటీ పడు.. నేను పోటీ పడతా ప్రజలు ఎవరికి ఓటు వేస్తే వారిదే విజయం.అదే నిజమైన ప్రజాస్వామ్యం. పోటీని ఎదుర్కోవడానికి ఎందుకు భయపడుతున్నారు? అని నిలదీశారు.50 శాతం రిజర్వేషన్లతో పోటీకి వచ్చిన మహిళా అభ్యర్థులను చెక్‌పోస్టులు పెట్టి అడ్డుకోవడం,చీరలు లాగడం, నామినేషన్ పత్రాలు చించేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఆసరా,చేయూత,అమ్మఒడి, విద్యాదీవెన వంటి పథకాలతో అక్కచెల్లెమ్మలకు గౌరవం కల్పిస్తే,కూటమి ప్రభుత్వం వారి ఆత్మగౌరవాన్ని రోడ్డుపై మంటగలుపుతోం దని,మండిపడ్డారు.పులివెందులలో మొత్తం 40 వార్డులు ఉంటే కేవలం 20 వార్డుల్లోనే నామినేషన్లు వేయనిచ్చారని, ఏడు జడ్పీటీసీ స్థానాల్లో నాలుగింటికే పోటీ చేసే అవకాశం ఇచ్చారని తెలిపారు.నామినేషన్లు వేయడానికి వెళ్లిన వారిపై లాఠీచార్జి చేయడమే కాకుండా తుపాకులతో 37 రౌండ్లు కాల్పులు జరిపారని, 20 స్టన్ షెల్స్,40 స్మోక్ షెల్స్,7 హ్యాండ్ గ్రెనేడ్లు ప్రయోగించారని ఆరోపించారు.బాధితులపైనే తిరిగి 924 మందిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడం దారుణమన్నారు.మూడు సింహాలను గుర్తుంచుకోండి రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘం,పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. పులివెందులలో నా కార్యకర్తలపై చేయి వేస్తే నాపై వేసినట్టే.చట్టాన్ని ఉల్లంఘించి అన్యాయం చేసిన అధికారులు రిటైర్ అయినా విడిచిపెట్టే ప్రసక్తే లేదు అని స్పష్టం చేశారు.సూపర్ సిక్స్,సూపర్ సెవెన్ పేరుతో 143 హామీలు ఇచ్చి మూడేళ్లు కావస్తున్నా అమలు చేయలేక ప్రజలను ఎదుర్కొనే ధైర్యం లేకనే చంద్రబాబు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని జగన్ ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వానికి మిగిలింది కేవలం రెండేళ్లేనని,ఆ తర్వాత వచ్చేది జగన్ 2.0 ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. "ఓటింగ్‌కు ముందు రోజే నేను పులివెందులకు వస్తాను.పోలింగ్ రోజు స్వయంగా బూత్‌లోకి వెళ్లి ఓటు వేస్తాను. అన్యాయం చేయడానికి ఎంతమంది వస్తారో రండి.. చూస్తాం. మేం చెయ్యి మడిచాం.. గట్టిగా తలపడదాం. పులివెందుల నుంచే ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం మొదలవుతుంది" అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, పులివెందుల వైకాపా ఇన్‌చార్జిలో వైయస్ మనోహర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, గంగాధర్ రెడ్డి మరియు ఇతర వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

మోదీ ఆలోచన, చంద్రబాబు యుక్తి, పవన్ కళ్యాణ్ శక్తితోనే ఏపీ అభివృద్ధి







-అదే అభివృద్ధి కొనసాగాలంటే కూటమిని గెలిపించండి

-అనంతపురం నగర ప్రజలకు పిలుపునిచ్చిన ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

-అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో కలిసి మీడియా సమావేశం

-నగర రూపురేఖలు మార్చేలా కూటమి మ్యానిఫెస్టో ఉందన్న పురందేశ్వరి

-వైసీపీకి ఓటు వేస్తే బురదలోకి వేసినట్టే.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 27 :

ప్రధాన మంత్రి మోదీ ఆలోచన, ముఖ్యమంత్రి చంద్రబాబు యుక్తి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శక్తితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో పాలన సాగుతోందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆమె ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మంత్రి సత్యకుమార్, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. నగరంలో ప్రచారం, కూటమి మ్యానిఫెస్టోను వివరించారు. 2024 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో విధ్వంసకర, విద్వేషపూరితమైన పాలనతో అభివృద్ధి పూర్తిగా గాడి తప్పిందని పురందేశ్వరి మండిపడ్డారు. మళ్లీ రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి తెస్తామన్న నమ్మకంతోనే ప్రజలు కూటమికి అఖండమైన మెజారిటీతో పట్టం కట్టారన్నారు. గత రెండున్నరేళ్లుగా ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. మోదీ ఆలోచనా శక్తి, చంద్రబాబు గారి యుక్తి, పవన్ కళ్యాణ్ శక్తి.. ఈ మూడు శక్తులు కలవడం వల్లే రాష్ట్రం వేగంగా ముందుకు సాగుతోందని కొనియాడారు. 2019-24 మధ్య వైసిపి ప్రభుత్వం అమృత్-1 పథకం కింద కేంద్రం ఇచ్చిన రూ. 175 కోట్లలో కేవలం రూ. 65 కోట్లు మాత్రమే వాడి మిగిలిన నిధులను ఏం చేసిందో తెలియదని, అప్పట్లో జరిగిన అభివృద్ధి కేవలం వైసీపీ నాయకుల జేబులకే పరిమితమైందని ధ్వజమెత్తారు. కానీ తమ కూటమి ప్రభుత్వం ఈ రెండున్నరేళ్లలోనే అనంతపురం తాగునీటి ప్రాజెక్ట్ కోసం రూ.700 కోట్లు కేటాయించిందన్నారు. ఇందులో కేంద్రం ఇచ్చిన రూ.400 కోట్లతో పాటు రూ. 300 కోట్ల బ్యాంక్ నిధులను కూడా తీసుకొచ్చామని వెల్లడించారు. నగర డ్రైనేజీ వ్యవస్థకు నిధులు మంజూరయ్యాయని వివరించారు. గత ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇవ్వకపోగా, ప్రస్తుతం తమ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని వివరించారు. వైసిపి పాలనలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని, కూటమి వచ్చాక రేమాండ్స్ లాంటి మూడు పెద్ద పరిశ్రమలు వచ్చాయన్నారు. కిసాన్ రైలు ద్వారా ఈ ప్రాంత ఉద్యాన పంటలైన అరటి, దానిమ్మలను 85 శాతం ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తూ రైతులకు అండగా నిలిచామని చెప్పారు. 'అణగదొక్కిన వారికి నేనున్నా' అనే పవన్ తత్వం, 'సమాజమే దేవాలయం' అనే టీడీపీ సిద్ధాంతం, 'సబ్ కా వికాస్' అనే మోదీ నినాదంతో కూటమి ముందుకు సాగుతోందన్నారు. 62 డివిజన్లలో అభ్యర్థులతో పాటు మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రమించే నైజం ఉన్న యువకుడు అజేష్ బాబును ఆశీర్వదించాలని కోరారు. కూటమి విడుదల చేసిన మేనిఫెస్టో ప్రకారం అనంత సాగరం చెరువును ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేస్తామని, డంపింగ్ యార్డ్ రహిత నగరంగా మారుస్తామని భరోసా ఇచ్చారు. నామినేషన్లు చించేశారంటూ వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని, గతంలో వారు నేర్పిన విద్యలనే ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఓటమి భయంతోనే ఆడలేక మద్దెల అన్న చందంగా వారు ఇలా ఏడుస్తున్నారని పురందేశ్వరి ఎద్దేవా చేశారు.

-ప్రజా స్పందన అద్భుతంగా ఉంది, మా విజయం ఖాయం..ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ వారం రోజులుగా తాము నగరంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించామని.. ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని తెలిపారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూపే ఓట్లు అడుగుతున్నామని, గత గొడ్డలి పార్టీ లాగా దౌర్జన్యాలు, దాడులు చేసి ఏకగ్రీవాలు చేసుకోవాలనే ఆలోచన తమకు లేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పులివెందుల, పుంగనూరు వంటి వైసిపి ఎమ్మెల్యేలు ఉన్న చోట్లే గొడవలు, అలజడులు జరుగుతున్నాయని విమర్శించారు. అనంతపురంలో మత కలహాలు సృష్టించడానికి వైసీపీ కుట్రలు పన్నినా తాము ఎంతో సంయమనంతో వ్యవహరించామని చెప్పారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ అధికారంలో ఉందని, నగరంలో కూడా కూటమి మేయర్ అభ్యర్థి అజేష్ బాబు గెలిస్తే ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధతో అనంతపురానికి ట్యాంక్ బండ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్ లాంటి భారీ ప్రాజెక్టులు వస్తాయని స్పష్టం చేశారు. పొరపాటున గొడ్డలి పార్టీకి ఓటు వేస్తే అది బురదలో పోసినట్టే అవుతుందన్నారు. రాష్ట్రంలో కేవలం 11 సీట్లు ఉన్న ఆ పార్టీ నేతలు ఎలాంటి నిధులు తీసుకురాలేరని గుర్తుచేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మేయర్ స్థానంతో పాటు 62 డివిజన్లలోనూ కూటమి చారిత్రాత్మక విజయం సాధించబోతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు.

రాప్తాడు స్థానిక సంస్థల ఎన్నికల్లో మొదలైన టీడిపి ప్రభంజనం







-నియోజకవర్గ వ్యాప్తంగా 24 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం

-ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన ఎంపీటీసీలు

-ఏకగ్రీవాలపై పరిటాల సునీత అభినందనల

-మరింత బాధ్యతగా ప్రజల కోసం పనిచేయాలని సూచన

-కక్కలపల్లి కాలనీలో వైసిపికి షాక్

-15 మంది కీలక నాయకులు టీడిపిలో చేరికలు

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 27:

రాప్తాడు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం ప్రారంభమైంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 6మండలాల్లో మొత్తం 24 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవంగా కైవసం చేసుకుని, ప్రత్యర్థులకు ఊహించని షాక్ ఇచ్చింది. నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 24 స్థానాలు ఏకగ్రీవం కావడంపై పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వ్యక్తమవుతోంది. ఇందులో అత్యధికంగా రామగిరి మండలంలో 7ఎంపీటీసీలు ఏకగ్రీవమయ్యాయి. పేరూరు-2 లో కురుబ సుధాకర్, నసనకోట భారతి, కుంటిమద్దిలో సుకన్య, ఎంసిపల్లిలో రాధాకృష్ణ, మాదాపురంలో గంగాదేవి, పోలేపల్లిలో తిమ్మానాయుడు, రామగిరిలో రాజేశ్వరి.. చెన్నేకొత్తపల్లి మండలంలో 5 స్థానాలు ఏకగ్రీవం కాగా అందులో నాగసముద్రం- దండు ఓబులేసు, బసంవల్లి -రమణ, చెన్నేకొత్తపల్లి-2 నాగరాజు, మేడాపురం-1 వసల లక్ష్మీకాంతమ్మ, వెంకటంపల్లి -అరుణ ఆత్మకూరు మండలంలో 4 స్థానాల్లో ఏకగ్రీవాలు కాగా అందులో, బి.యాతేరు-మల్లికార్జున రెడ్డి, ముట్టాల-గీతారాణి, సింగంపల్లి-గోవింద నాయక్, వేపచెర్ల-లక్ష్మీదేవి అనంతపురం రూరల్ మండలంలో 4 స్థానాల్లో ఏకగ్రీవం కాగా అందులో ఆకుతోటపల్లి-2 వీణాప్రియ, కక్కలపల్లి కాలనీ-2 గుర్రం రాధమ్మ, కందుకూరు-1 ఓబులేష్, కురుగుంట-ఎం.వెంకటేష్ కనగానపల్లి మండలంలో 3 స్థానాలు ఏకగ్రీవం కాగా అందులో కె.ఎన్.పాళ్యం-అంజనప్ప, తగరకుంట-సాకే స్వాతి, వేపకుంట -చిన్న కుల్లాయప్ప. రాప్తాడు మండలంలోని బొమ్మేపర్తిలో మల్లేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారంతా ఆయా మండలాల ముఖ్య నాయకులతో కలిసి అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతని మర్యాదపూర్వకంగా కలిశారు. వారంతా ఎమ్మెల్యే సునీతకు పుష్పగుచ్ఛాలు అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన ఎంపీటీసీలకు శాలువాలతో సత్కరించి.. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయం మనపై మరింత బాధ్యత పెంచిందని.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.

-కక్కలపల్లి కాలనీలో వైసిపికి షాక్

ఒకవైపు ఏకగ్రీవాల జోరు కొనసాగుతుండగానే, మరోవైపు నియోజకవర్గంలో ప్రతిపక్ష వైసిపికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అనంతపురం రూరల్ మండలం, కక్కలపల్లి కాలనీ ఎంపీటీసీ-3 పరిధికి చెందిన 15 మంది ముఖ్య వైసిపి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో వారందరికీ ఆమె కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పరిటాల సునీత చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై వైసిపిని పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు.

కురువ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు ను మర్యాదపూర్వకంగా కలిసిన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 27 :

అనంతపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్ కురువ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో విజయానికి తమ వంతు కృషి చేయాలని మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్ వారిని కోరారు. దీనికి వారు కూడా సానుకూలంగా స్పందించారు.

మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వంలో ఎమ్మెల్యే దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి









-42, 43 డివిజన్లలో ముమ్మరంగా దగ్గుపాటి శ్రీలక్ష్మి ప్రచారం

-ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణికి మహిళల నుంచి అనూహ్య స్వాగతం

-కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 27 :

మున్సిపల్ ఎన్నికల వర్సంలోకి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సతీమణి శ్రీమతి దగ్గుపాటి శ్రీలక్ష్మి, కుమార్తె దగ్గుపాటి అశిత దిగారు. మంగళవారం సాయంత్రం ఆమె నగరంలోని 42 కార్పొరేటర్ అభ్యర్థి గోళ్ళ సుధాకర్ నాయుడు, 43వ డివిజన్ అభ్యర్థి పరిమి రాజారావు, 40వ డివిజన్ అభ్యర్థి స్నేహా తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విస్తృతంగా ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్థానిక మహిళా నేతలు, కూటమి నాయకులతో కలిసి ఆమె ప్రతి ఇంటికీ తిరుగుతూ ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. దగ్గుపాటి శ్రీలక్ష్మి ప్రచారానికి నగర ప్రజల నుండి, ముఖ్యంగా మహిళా ఓటర్ల నుండి అపూర్వమైన స్పందన లభించింది. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ, గత రెండున్నర ఏళ్లుగా కూటమి ప్రభుత్వం అనంతపురం నగర నియోజకవర్గంలో చేపట్టిన రికార్డు స్థాయి అభివృద్ధి కార్యక్రమాలను, ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. నగర సమగ్ర వికాసం కోసం, మౌలిక వసతుల కల్పన నిరంతరాయంగా సాగాలన్నా మున్సిపల్ కార్పొరేషన్‌లో కూటమి జెండా ఎగరడం ఎంతో అవసరమన్నారు. కేంద్రంలో మరియు రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వ నిధులతో అనంతపురాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దడానికి నగర మేయర్ అభ్యర్థి అజేష్ కి, అలాగే 42, 43 డివిజన్ల



కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

62 స్థానాల్లో 38 చోట్ల బీసీలకు అవకాశం కల్పించాం





-ఇది మాకు బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

-అనంతపురంలో ఘనంగా ఎన్డీఏ కూటమి బీసీల ఆత్మీయ సమావేశం

-కార్యక్రమంలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య, మంత్రి సత్య కుమార్

-34 శాతం రిజర్వేషన్ అడ్డుకున్న ద్రోహి జగన్ రెడ్డి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 27 :

అనంతపురం నగరంలో 62 డివిజన్లు ఉంటే అందులో 38 మందికి బీసీలకు అవకాశం కల్పించామని.. ఇది బీసీల పట్ల మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని రామ్ నగర్ కమ్మ భవన్ వేదికగా నేడు ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో "బీసీల ఆత్మీయ సమావేశం" జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.సి. సంక్షేమ సంఘం జాతీయ నాయకులు, బీజేపీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, మంత్రి సత్య కుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మేయర్ అభ్యర్థి అజేష్ బాబు ఇతర కీలక నాయకులు పాల్గొన్నారు. నగరంలోని బీసీ సామాజిక వర్గాల ప్రతినిధులు, ప్రజలు, కూటమి కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ బీసీలకు మొదటి నుండి రాజకీయంగా, సామాజికంగా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నది తెలుగుదేశం పార్టీ మరియు కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రయత్నం చేస్తే, జగన్ రెడ్డి దాన్ని సుప్రీంకోర్టు వరకు లాగి కుట్రపూరితంగా అడ్డుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు పరిమితుల వల్ల సాంకేతికంగా అడ్డంకులు ఎదురైనప్పటికీ, ప్రస్తుత కూటమి సీఎం చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధిని నిరూపించుకుంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఏకంగా 34 శాతానికి పైగా సీట్లను కేటాయించి వారిపై ఉన్న ప్రేమను చాటుకుందని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం బీసీలను కేవలం తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే వాడుకుందని, వారికి ఎలాంటి నిజమైన ప్రాధాన్యత ఇవ్వలేదని ఎమ్మెల్యే ఆరోపించారు. అందుకు భిన్నంగా తాము అధికారంలోకి వచ్చాక, ప్రస్తుతం నగరంలో 11 కార్పొరేషన్లకు సంబంధించిన రాష్ట్ర డైరెక్టర్ల పదవులలో అనంతపురానికి అవకాశం వస్తే.. అందులో ఏకంగా 8 పదవులను బీసీలకే ఇచ్చి గౌరవించామన్నారు. అనంతపురం నగర జనాభాలో సగానికి పైగా బీసీ సోదరులే ఉన్నారని, అందుకే ఈ మున్సిపల్ ఎన్నికల్లో నగరంలోని మొత్తం 62 డివిజన్లలో ఏకంగా 38 స్థానాలను బీసీ అభ్యర్థులకే కేటాయించామని చెప్పారు. ఇది కేవలం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, బీసీల పట్ల తమ కూటమికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని స్పష్టం చేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, నగర సమగ్ర ప్రగతి కోసం ఎన్డీఏ మేయర్ అభ్యర్థి కె. అజేష్ తో పాటు 62 డివిజన్లలో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగర ప్రజలను కోరారు.



అవినీతి రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకం



-వీవీకేకే డిగ్రీ కళాశాలలో ఏసీబీ ఆధ్వర్యంలో అవినీతి నిరోధక అవగాహన కార్యక్రమం

అనంతపురం, విద్య, కదిలించే వార్త, అక్టోబర్ 27:



అవినీతి రహిత సమాజ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీఎస్పీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురంలోని పీవీకేకే డిగ్రీ కళాశాలలో అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవినీతిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఏసీబీ డీఎస్పీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి దేశ అభివృద్ధికి ప్రధాన అవరోధంగా మారుతుందని, సమాజంలో పారదర్శకత, జవాబుదారీతనం, నిజాయితీ వంటి విలువలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. అవినీతి వల్ల సమాజానికి కలిగే దుష్పరిణామాలు, ప్రజా వ్యవస్థలపై దాని ప్రభావం, అవినీతి నిర్మూలనలో



ప్రతి పౌరుడి బాధ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, నిజాయితీని అలవర్చుకోవాలని సూచించారు. అవినీతిని అరికట్టేందుకు ప్రజల్లో చైతన్యం పెరగాలని, ప్రభుత్వ సేవలలో పారదర్శకతను ప్రోత్సహించాలని ఏసీబీ అధికారులు వివరించారు. అవినీతి కార్యకలాపాలను ప్రోత్సహించకుండా వాటికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడాలని, చట్టబద్ధమైన మార్గాలను అనుసరించాలని విద్యార్థులకు సూచించారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు వస్తే అవినీతి రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని



తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రాఘవేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక బాధ్యత, నిజాయితీని పెంపొందించడం ఎంతో అవసరమన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ డీఎస్పీ ప్రసాద్ రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు మోహన్, రామకృష్ణయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్లు జయమ్మ, అమిత్ ఖాన్, కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రాఘవేంద్ర ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీకి మించి మద్యం విక్రయాలు?



-గండేపల్లి వైన్స్‌పై వినియోగదారుల ఆరోపణలు

గండేపల్లి, అక్టోబర్ 27 (కదిలించే వార్త) :

మద్యం బాటిళ్లపై ముద్రించిన ఎమ్మార్పీ ధరల కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారంటూ గండేపల్లి వైన్స్ షాప్‌పై మద్యం వినియోగదారులు ఆరోపణలు చేస్తున్నారు. ఒక్కో బాటిల్‌పై రూ.10 నుంచి రూ.20 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు పలువురు వినియోగదారులు వాపోతున్నారు.మద్యం ధరలపై నియంత్రణ ఉంటుందని భావించినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఎమ్మార్పీ కంటే అధికంగా వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే తరహాలో మరికొన్ని ప్రాంతాల్లోనూ షాపుల నిర్వాహకులు వరస్పరం సమన్వయంతో అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ అదనపు వసూళ్లకు సంబంధిత ఎక్సైజ్ అధికారుల సహకారం ఉందంటూ కొందరు వినియోగదారులు ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను పరిశీలించి, ఎమ్మార్పీ కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లు తేలితే చర్యలు తీసుకోవాలని మద్యం వినియోగదారులు కోరుతున్నారు.మద్యం బాటిళ్లపై ఉన్న ఎమ్మార్పీ ప్రకారం విక్రయాలు జరుగుతున్నాయా? అదనపు వసూళ్లకు పాల్పడుతున్నారా? అనే అంశాలపై అధికారులు తనిఖీలు నిర్వహించి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని మధ్యం ప్రియులు కోరుతున్నారు.

పొత్తు ధర్మాన్ని గౌరవించి బీఫామ్‌లు వచ్చిన అభ్యర్థులే పోటీలో ఉండాలి: తుమ్మలపల్లి రమేష్


జగ్గంపేట అక్టోబర్ 27 (కదిలించే వార్త):




జగ్గంపేట నియోజకవర్గ జనసైనికులకు, ఇప్పటికే ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్లు వేసిన అభ్యర్థులకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఒక విజ్ఞప్తి చేశారు.కూటమిలో భాగంగా జనసేన పార్టీకి కేటాయించిన స్థానాలకు సంబంధించి మాత్రమే బీఫామ్‌లు అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలిపారు. పార్టీ బలం ఉన్న ప్రాంతాల్లో పోటీ చేయాలనే ఉద్దేశంతో పలువురు జనసైనికులు నామినేషన్లు వేసినప్పటికీ, కూటమి సీట్ల సర్దుబాటు కారణంగా అందరికీ బీఫామ్‌లు అందజేయలేకపోయామని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కూటమి పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలకు అనుగుణంగా బీఫామ్‌లు అందుకున్న అభ్యర్థులు మాత్రమే ఎన్నికల బరిలో కొనసాగాలని కోరారు. బీఫామ్‌లు అందని అభ్యర్థులు పార్టీ నిర్ణయాన్ని గౌరవించి, తమ నామినేషన్లను ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

-కిర్లంపూడి జడ్పీటీసీ విషయంలో తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ కీలక నిర్ణయం

కిర్లంపూడి మండలం జడ్పీటీసీ అభ్యర్థిగా తుమ్మలవల్లి సాయి గుణశేఖర్‌కు అవకాశం వచ్చినప్పటికీ, కూటమిలో విభేదాలు తలెత్తకూడదనే ఉద్దేశంతో ఆయన తన బీఫామ్‌ను నమర్పించకుండా నిర్ణయం తీసుకున్నారని తుమ్మలపల్లి రమేష్ వెల్లడించారు. అదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో తన తోటి



జనసైనికులకు



బీఫామ్‌లు అందకపోవడంతో, అందరినీ దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

-పదవులు రాని జనసైనికులకు భవిష్యత్తులో అవకాశం కల్పించేందుకు కృషిని

ప్రస్తుత ఎన్నికల్లో అవకాశం దక్కని జనసైనికులు నిరాశ చెందవద్దని తుమ్మలపల్లి రమేష్ తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభించేలా కృషి చేస్తానని, రాబోయే పంచాయతీ ఎన్నికల్లో వారికి తగిన స్థానాల్లో అవకాశం కల్పించేలా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.కూటమి ఐక్యతను కాపాడుతూ, పార్టీ నిర్ణయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని ఆయన కోరారు.

జగన్ ఉడత బెదిరింపులకు భయపడేవారు ఇక్కడ ఎవరూ లేరు: మంత్రి అచ్చెన్నాయుడు

-జగన్ వ్యాఖ్యలపై మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్

-'మా టైం వస్తుంది' అనడానికి ఇది జమీందారీ రాజ్యం కాదని చురక

-గత ఐదేళ్ల పాలనలోని హింసాత్మక ఘటనలను గుర్తు చేసిన అచ్చెన్నాయుడు

-సొంత కుటుంబ సభ్యులపైనే జగన్ కక్ష సాధిస్తున్నారని తీవ్ర ఆరోపణ

-సోషల్ మీడియా వేదికగా జగన్‌పై విమర్శలు గుప్పించిన వ్యవసాయ మంత్రి



అక్టోబర్ 27 (కదిలించే వార్త) :

వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ఉడత బెదిరింపులకు, హెచ్చరికలకు భయపడేవారెవరూ ఇక్కడ లేరని, ఇది ప్రజాస్వామ్యం తప్ప జమీందారీ రాజ్యం కాదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు అచ్చెన్నాయుడు సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేశారు. "వడ్డీతో సహా చెల్లిస్తాం", "ఇప్పుడు మీ టైం.. తర్వాత మా టైం" వంటి హెచ్చరికలను మానుకోవాలని అచ్చెన్నాయుడు హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో తుది తీర్పు ఇచ్చేది ప్రజలేనని గుర్తుంచుకోవాలన్నారు. గత ఐదేళ్ల దారుణ పాలనపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక, అధికారులను, పోలీసులను బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి అభ్యర్థి పూర్తి స్వేచ్ఛతో నామినేషన్ వేస్తున్నారని, తమ పాలనకు, గత పాలనకు ఉన్న తేడా ఇదేనని పేర్కొన్నారు. గతంలో జరిగిన హింసాత్మక ఘటనలను ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. సొంత పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిపై వైసీపీ నేతలు దాడి చేసినా, పుంగనూరులో మిథున్‌రెడ్డి హింస సృష్టించినా జగన్‌కు కనపడలేదా అని ప్రశ్నించారు. మాచర్లలో బోండా ఉమ, బుద్ధా వెంకన్నలపై జరిగిన దాడులను, ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్‌ను తొలగించేందుకు తెచ్చిన నల్ల ఆర్డినెన్స్‌ను ప్రజలు మర్చిపోలేదన్నారు. జగన్ తన నైజాన్ని మరోసారి బయటపెట్టుకున్నారని, ఎన్ని పాదయాత్రలు చేసినా, పొర్లుదండాలు పెట్టినా ప్రజలు ఇక నమ్మరని విమర్శించారు. "సొంత చెల్లి, మేనకోడలిపైనే కక్ష సాధించే సైకో, దుర్మార్గుడు రాష్ట్ర ప్రజలకు ఏం మేలు చేస్తాడు? తండ్రిలాంటి మేనమామ స్థానంలో ఉండి, సొంత మేనకోడలి వివాహానికే అడ్డంకులు సృష్టిస్తున్నావంటే నీ రాక్షసత్వం అర్థమవుతోంది" అంటూ అచ్చెన్నాయుడు తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు.

జగ్గంపేటలో టీడీపీ అభ్యర్థులకు బీ-ఫారాల పంపిణీ



జగ్గంపేట అక్టోబర్ 26 (కదిలించే వార్త):

జగ్గంపేట రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నందడి నెలకొంది. తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ అభ్యర్థులకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా బీ-ఫారాలు అందజేశారు.జగ్గంపేట జెడ్పీటీసీ అభ్యర్థిగా జీను మణిబాబు, కిర్లంపూడి జడ్పిటిసి అభ్యర్థి తోట రవి, గోకవరం జెడ్పీటీసీ అభ్యర్థిగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కన్నబాబు కుమార్తె డాక్టర్ టీనా కేర్లిన్ లకు బీ-ఫారాలు అందజేశారు. అలాగే ఎంపీపీ అభ్యర్థులుగా జగ్గంపేట నుండి రేఖా ధనలక్ష్మీ బుల్లిరాజు,



గోకవరం నుండి జనపరెడ్డి హిమ శైలు సుబ్బారావు, కిర్లంపూడి నుండి అల్లు ఉదయశ్రీ విజయకుమార్, గండేపల్లి నుండి శ్రీమంతుల నాగరత్నంలకు బీ-ఫారాలు అందించారు. వీరితో పాటు జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాలకు చెందిన టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థులందరికీ బీ-ఫారాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమమే మనకు శ్రీరామరక్ష అని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో కూటమి పట్ల అపారమైన విశ్వాసం ఉందని, ఈ స్థానిక ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా దక్కవని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అడపా భారత్,





కన్నబాబు, ఎస్వీఎన్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, వీరం రెడ్డి కాశిబాబు, పిల్ల చంటిబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జగ్గంపేట ఆసుపత్రిలో డీసీహెచ్ఎస్ ఆకస్మిక తనిఖీ

గండేపల్లి అక్టోబర్ 27 (కదిలించే వార్త):

తుఫాను ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా కాకినాడ డీసీహెచ్ఎస్ డాక్టర్ మహేష్ జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తుఫాను సమయంలో ఆసుపత్రికి వచ్చే బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సౌకర్యాలు, వైద్య పరికరాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో తుఫాను సమయంలో అవసరమైన నదుపాయాలన్నీ సక్రమంగా ఉన్నాయని గుర్తించిన ఆయన, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. ప్రణీత్‌ను అభినందించారు. తుఫాను ప్రభావిత పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు సత్వర వైద్య సేవలు అందించాలని సూచించారు. తుఫాను సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలతో సిద్ధంగా ఉండాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.









అవినీతిపరుల నుంచి అనంతపురాన్ని కాపాడుకుందాం









- వైసీపీని గెలిపిస్తే ప్రజలకు జవాబుదారీగా ఉంటాం
-ప్రజల ఆస్తులకు రక్షణగా మేమంతా నిలుస్తాం
-రెండున్నరేళ్లుగా ఎమ్మెల్యే అనుచరుల అరాచకాలు
-ఓటు ద్వారా బీజేపీ, టీడీపీ, జనసేనకు బుద్ధి చెప్పండి
-ఎన్నికల ప్రచారంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత
-49, 50 డివిజన్లలో మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో కలిసి ప్రచారం

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 27 :

దౌర్జన్యకారులు, అవినీతిపరుల నుంచి అనంతపురం నగరాన్ని రక్షించుకోవాలంటే కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. మంగళవారం నగరంలోని 49, 50 డివిజన్లలో మేయర్ అభ్యర్థితో రమేష్‌గౌడ్‌తో కలిసి ఆయా డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులు ఆరీఫా, లక్ష్మీదేవి (సీపీఐ) తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి కూటమి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందన్నారు. ఈ ఎన్నికల్లో పోలీసులను గుప్పెట్లో పెట్టుకుని గెలవాలన్న ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. కూటమి నేతలకు ఓటమి భయం పట్టుకుందని చెప్పారు. అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిపించుకుని భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో తాము ఇంటింటికీ వెళ్తుంటే వైఎస్ జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు మధ్య తేడాను ప్రజలే బేరీజు వేస్తున్నారని తెలిపారు. రెండున్నరేళ్లలో ఇక్కడి ఎమ్మెల్యే, అనుచరులు ఎలా దోపిడీ చేశారో ప్రజలే చర్చించుకుంటున్నారని చెప్పారు. ప్రజాసేవ కోసం కాదు.. ఈ అనంతపురం నగరాన్ని దోచుకునేందుకే వాళ్లు ఎమ్మెల్యే అయ్యారు..అంటూ ఓటర్లే తమతో చెబుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. గతంలో వైసీపీ ఐదేళ్ల పాలనలో అనంతపురంలో ఎలాంటి అలజడులు లేవని, ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగించారని తెలిపారు. కూటమి వచ్చాక రెండున్నరేళ్లలో భూకబ్జాలు, దందాలు, అరాచకాలు, డబుల్ రిజిస్ట్రేషన్లు పెరిగిపోయాయని తెలిపారు. అవినీతిపరుల నుంచి నగరాన్ని కాపాడుకోవాలంటే ఈ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో పాటు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే తామంటే నగరానికి, ప్రజలకు కాపలాదారులుగా ఉంటామని.. కూటమి నేతల దౌర్జన్యాలను అడుగడుగునా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు ఓటు ద్వారా బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు.

-బీజేపీ అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించండి : జగదీష్

అనంతపురం కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా బీజేపీ నుంచి పోటీ చేస్తున్న అజేష్ బాబును చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఐ సీనియర్ నేత జగదీష్ పిలుపునిచ్చారు. 49, 50 డివిజన్లలో ఆయన వైసీపీ, సీపీఐ అభ్యర్థులకు మద్దతుగా అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ మంత్రి సత్యకుమార్‌తో పాటు రాష్ట్ర నాయకులంతా వచ్చి అనంతపురం ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపుతున్నారని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ 12 ఏళ్లుగా అధికారంలో ఉందని, రాష్ట్రాన్ని ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు.





గతంలో ఓట్ల కోసం ప్రతి వ్యక్తి అకౌంట్‌లో రూ. 15 లక్షలు వేస్తామని మోదీ హామీ ఇచ్చినట్టే అనంతపురంలో బీజేపీ అలవికాని హామీలను ఇస్తోందని చురకలంటించారు. బీజేపీని గెలిపిస్తే మతసామరస్యం ఉండదని, అనంతపురం కార్పొరేషన్‌లో వైసీపీ, సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

మార్వాడి సోదరులను కలిసిన మేయర్ అభ్యర్థి సి.రమేష్







అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 27:

అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థి సి.రమేష్ కృష్ణకళా మందిర్‌లో జరిగిన మార్వాడి ఆత్మీయ కలయిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్వాడి సోదరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మార్వాడి సమాజ ప్రముఖులు సి.రమేష్‌తో ఆత్మీయంగా మాట్లాడి, ఆయన మేయర్ పదవికి పోటీ చేస్తున్న సందర్భంగా తమ పూర్తి సహకారం, మద్దతు ఉంటుందని తెలిపారు. నగర అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి వైసీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ కృషి చేస్తారని వారు నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ అభ్యర్థి సి.రమేష్ మాట్లాడుతూ.. మార్వాడి సోదరులు చూపిన ఆత్మీయతకు, విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సహకారంతోనే అనంతపురం నగరాన్ని అభివృద్ధి చేయాలని, ప్రజల కోరికలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతపురం మేయర్ ఎన్నికల నేపథ్యంలో వివిధ సంఘాలు, సమాజాల నుంచి సి.రమేష్‌కు మద్దతు వ్యక్తమవుతున్న సందర్భంగా, మార్వాడి సోదరుల సానుకూల స్పందన పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచింది. వైసీపీ మేయర్ అభ్యర్థిగా సి.రమేష్‌ను పార్టీ అధిష్టానం ఎంపిక చేసిన తర్వాత ఆయన వివిధ వర్గాలతో సమన్వయం కొనసాగిస్తున్నారు.

'ఫ్యాన్ గుర్తు'కు ఓటు వేయండి....



















అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 27 :

అనంతపురం కార్పొరేషన్ వరిధిలోని 27, 28, 29 డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతవురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, కార్పొరేటర్ అభ్యర్థులు దేవరకొండ సులోచన, మడకశిర శ్రీనివాసులు కృష్ణ నవ్య, కొండ్రెడ్డి భారతి. ప్రజలతో మమేకమవుతూ ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరిన అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్ల పాలనను, ఈ రెండున్నరేళ్ల పాలనను వివరించిన నాయకులు చంద్రబాబు ఇచ్చిన హామీలు..అమలు చేయని వైనాన్ని, నిత్యావసర సుకుల ధరలను గుర్తు చేసిన అనంత, రమేష్‌గౌడ్ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే అనంతపురం నగరాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్న మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 &
Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710